జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 26, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## తెలంగాణ కాంగ్రెస్ గద్దెపై

# సీతక్క







- ఫలితాల తర్వాత ప్రకటన
- ఫలించిన రేవంత్ ఒత్తిడి
- ఇరులుంటే పార్టీ-పాలనలోఇబ్బంది
- సీతక్క ఉంటే సాఫీగా నిర్ణయాల అమలు
- పైగా గిరిజనురాలికి పట్టం కట్టామన్న కీర్తి
- మంత్రివర్గ విస్తరణ కూడా అప్పుడే

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలంగాణ పీసీసీ చీఫ్‌గా గిరిజన మహిళ, మంత్రి సీతక్కను నియమించేందుకు రంగం సిద్ధమయిందా? ఆమె ఉంటే పార్టీ-ప్రభుత్వంలో భవిష్యత్తులో తీసుకోబోయే, తన నిర్ణయాలు సాఫీగా అమలవుతాయని రేవంత్ భావిస్తున్నారా? అందుకే అధిష్ఠానంపై ఒత్తిడి చేసి మరీ సీతక్కను, పీసీసీ గద్దెపై కూర్చోబెట్టేందుకు ప్రయతిస్తున్నారా? పార్లమెంటు ఎన్నికల ఫలతాల తర్వాత, సీతక్కకు పీసీసీ పట్టం కట్టడం ద్వారా.. తొలిసారి గిరిజన మహిళకు పార్టీ పగ్గాలిచ్చిన ఘనతను రేవంత్ సొంతం చేసుకోబోతున్నారా?.. సీతక్కకు పీసీసీ పీఠం కట్టబెట్టడం ద్వారా, రేవంత్ పార్టీపై తన పట్టుకొనసాగించనున్నారా?.. ఇదీ ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో హాట్ టాపిక్.

మంత్రి సీతక్కకు ప్రమోషన్ లభించబోతోంది. తొలి గిరిజన మహిళ సీతక్క, తెలంగాణ పీసీసీ చీఫ్‌గా గద్దెనెక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి అనుచరురాలు.. ఆయన అమితంగా అభిమానించి, గౌరవించే సీతక్కకు పీసీసీ పీఠం కోసం, రేవంత్ ఆమేరకు చేసిన ఒత్తిడి ఫలించినట్లు తెలుస్తోంది. ప్రతి రాఖీ పండుగకు రేవంత్‌కు, సీతక్క రక్షాబంధన్ కడుతుంటారు. పైగా ఇద్దరూ ఒకేసారి టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారే. మంత్రివర్గంలో సీతక్కకు స్థానం దక్కడానికి సైతం, రేవంత్ కారణమన్నది బహిరంగ రహస్యం. అలాంటి విశ్వసనీయురాలైన సీతక్కకు, పీసీసీ పట్టం కట్టేందుకు రేవంత్ ఒత్తిడి ఫలించినట్లేనని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

ప్రస్తుతం రేవంత్‌రెడ్డి అటు పీసీసీ చీఫ్-ఇటు సీఎంగా, రెండు పాత్రలూ జమిలిగా పోషిస్తున్నారు. దానితో అటు రెండింటిపైనా సీరియస్‌గా దృష్టి సారించలేకపోతున్నారు. పైగా ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ రంగంలోకి దిగారు. లోక్‌సభ అభ్యర్థులకు భారీ స్థాయిలో ఆర్థిక సాయం చేసి, పార్టీ ఉనికి కొనసాగించే లక్ష్యంలో ఉన్నారు. అటు బీజేపీ కూడా కాంగ్రెస్‌పై తన దాడిని పెంచు



తోంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతోందన్న జోస్యాలతో గందరగోళం మొదలయింది. అటు ఎన్నికల హామీలు కూడా నెరవేర్చాల్సిన అవసరం ఉంది. అది చేయాలంటే కేవలం ప్రభుత్వంపైనే, పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సి ఉంది.

అదే సమయంలో ఇటు పార్టీపైనా తన పట్టు కొనసాగించాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్‌లో తనకంటే సీనియర్లలో చాలామందికి, నేరుగా హైకమాండ్‌తో సత్సంబంధాలున్నాయి. కాంగ్రెస్‌లో ఎవరినీ తక్కువ అంచనావేయడానికి వీలు లేదు. ఎవరి దారులు వారికి ఉంటాయి. నిజానికి ఇప్పుడున్న పరిస్థితిలో రేవంత్‌కు హైకమాండ్‌లో ఎలాంటి ఇబ్బందులూ లేవు. పార్టీ అవసరాలు తీరుస్తున్నందున, పార్టీ నాయకత్వం ఆయనపై సానుకూలంగానే ఉంది. అయినా సరే.. రాష్ట్రస్థాయిలో పీసీసీ చీఫ్‌గా, తన వర్గీయులు ఉండటమే రేవంత్‌కు సేఫ్ అన్నది సీనియర్ల విశ్లేషణ.

అంటే.. పీసీసీ చీఫ్‌గా బలమైన సీనియర్ నాయకుడిని నియమిస్తే, పాలనాపరంగా-పార్టీపరంగా రేవంత్‌కు సమస్యలు తప్పవు. నిజానికి కాంగ్రెస్ అధికారంలో ఉంటే.. సీఎంకు సమానమైన ప్రాధాన్యం, పీసీసీ చీఫ్‌కు ఉంటుంది. అంటే పార్టీ పదవుల నుంచి.. నామినేటెడ్ పోస్టులు, వివిధ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక వరకూ పీసీసీ చీఫ్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. చివరకు మంత్రివర్గ విస్తరణ కూర్పులో కూడా పీసీసీ చీఫ్‌తో సమన్వయం చేసుకోవలసిందే. ఏ నిర్ణయమైనా సీఎం సొంతగా తీసుకోవడానికి లేదు. ఏ జాబితాలైనా కలసి సమన్వయంతో ఢిల్లీకి పంపిచాల్సిందే.

ఆ ప్రకారంగా ఎవరైనా సీనియర్ నేత పీసీసీ అధ్యక్షుడయితే, రేవంత్‌కు సహజంగా పార్టీపై ఉన్న పట్టు తగ్గిపోతుంది. ఇప్పటి వరకూ జిల్లా పార్టీ అధ్యక్షులు, పీసీసీ పదవుల ఎంపికలో.. పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది. వేరే నేత ఆ స్థానంలోకి వస్తే, రేవంత్‌కు సహజంగా ఆ స్థాయి ప్రాధాన్యం ఉండదన్నది బహిరంగం. అప్పుడు కొత్త చీఫ్ తన ప్రాధాన్యాతల ప్రకారం నియామకాలు చేస్తారు. ఆ క్రమంలో ఆయన

మిగతా.. 2లో



### ఒకే గొడుకు కిందకు
## విపత్తు నిర్వహణ వ్యవస్థ

- జూన్ 4లోపు ప్రణాళిక సిద్ధం చేయండి
- నాళాల పూడికతీతలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు
- ఎన్నికల కోడ్ ముగిశాక నగరంలో తనిఖీ చేస్తా
- నిర్లక్ష్యం వహించిన వారిపై వేటు తప్పదు
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

హైదరాబాద్ మహానగరానికి సంబంధించి వివిధ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం ఆయన వర్షాకాలం రానున్న దృష్ట్యా అధికారులతో సమీక్షించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిం చాలని, కేవలం వర్షాకాలంలో మాత్రమే కాకుండా 365 రోజులు పనిచేసేలా వ్యవస్థను తయారు చేయాలని సూచించారు. ఒక్కో విభాగం నుంచి ఒక్కో అధి కారి బాధ్యత వహించేలా వ్యవస్థ ఉండాలి. జూన్ 4 లోగా పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. నాళాల పూడిక తీతలో నిర్లక్ష్యం వహించరాదని

మిగతా.. 2లో

## ఉమ్మడి రాజధాని గడువును పొడిగించొచ్చు

- రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయొచ్చు
- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ట్వీట్



విశాఖ, మహానాడు:

ఉమ్మడి రాజధాని గడువును మరో పదేళ్లు పొడిగించొచ్చని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. మరో వారంరోజుల్లో ఉమ్మడి రాజధాని గడువు ముగియనుండటంతో ఆయన చేసిన ట్వీట్ వైరలవుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాద్ నగరం పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉం ది. ప్రస్తుతం కాలపరిమితి ముగుస్తుండగా ఏపీకి రాజధాని లేదు. ఈ క్రమంలో రాష్ట్రపతి హైదరాబాద్‌ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచేలా ఆర్డినెన్స్ జారీ చేయడాన్ని పరిశీలిస్తారని ట్వీట్ చేశారు.

## రేవంత్.. బస్తీమే సవాల్!

- టైం మీరు చెప్పినా సరే మమ్మల్ని చెప్పమన్నా సరే
- పౌరసరఫరా శాఖలో అవినీతిపై నిజనిర్ధారణ కమిటీ
- మౌనం అంగీకారమేగా...ఇప్పటికైనా వాస్తవాలు తేల్చండి
- ప్రజల తరపున 19 ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి
- సీఎం రేవంత్‌కు బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి లేఖ
- ధాన్యం కొనుగోళ్లు, సన్నబియ్యంలో అక్రమాలపై ప్రశ్నలు
- సమాధానం చెప్పాల్సిన మంత్రి తప్పించుకుంటారా?
- బహిరంగ చర్చకు ఎప్పుడైనా..ఎక్కడైనా సిద్ధమే
- ఆధారాలతో సీబీఐకు ఫిర్యాదు చేస్తామని వెల్లడి



హైదరాబాద్, మహానాడు:

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, సన్నబియ్యం కొనుగోలు, రేషన్ సరుకుల సరఫరాలో చాలా అవకతవకలు జరిగాయని మరోసారి బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తాను ఆధారాలతో సహా బయటపెట్టినా సంబంధిత శాఖ మంత్రి మౌనంగా ఉండటమంటే అక్రమాలు

మిగతా.. 8లో


## ఉత్తరాంధ్రాలో రెండు వేల కోట్ల అస్సైన్డ్ భూములు కొట్టేసిన సీఎస్ జవహర్ రెడ్డి

- వైఎస్ భారతి, విజయసాయి రెడ్డి, మంత్రి మేరుగు నాగార్జున ముఠా భూములను చేజిక్కించుకొన్నాయి
- జవహర్ రెడ్డి వత్తిడితో వందల ఎకరాలు చేతులు మారి రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి
- అసైన్డ్ భూములపై జవహర్ రెడ్డి కన్నేశారు
- జవహర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అయ్యాకే భూముల మార్పిడి జీ వో 596
- ఆ జీవో ఆధారంగా కుమారుడిని విశాఖలో పెట్టి 800 ఎకరాలకు పైగా భూముల డీల్స్
- అసైన్డ్ భూములు కొట్టేసిన వైసీపీ నేతలు, ఐఏఎస్‌లపై సీబీఐ విచారణ జరపాలి
- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాఖ, మహానాడు:

రోమ్ నగరం తగల పడి పోతుంటే ఫిడేల్ వాయించినట్టు..రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జవహర్ ఒక పక్క ఎన్నికల హింసమీద విచారణ జరుగు





తుంటే, విశాఖ వచ్చి భూ వ్యవహారాలు చేస్తున్నారు. మరోవైపు భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు పరిశీలన పేరు చెప్పి సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ప్రమాణ స్వీకారం ఏర్పాట్లు సమీక్ష జరిపారు.

వాటి రిజిస్ట్రేషన్ల కోసం నాలుగు రోజుల

మిగతా.. 2లో

## చిక్కుల్లో సీఎస్ జవహర్‌రెడ్డి!

- విశాఖలో వేలాది అసైన్డ్ ఎకరాలు కాజేశారని జనసేన ధ్వజం
- కొడుకు కోసమే ల్యాండ్ డీల్స్ చేశారన్న జనసేన నేత యాదవ్
- నిన్నటి వరకూ జగన్ సర్కారుకు కొమ్ముకాస్తున్నారన్న ఆరోపణలు
- ఏబీకి పోస్టింగ్ ఇవ్వకుండా అడ్డుపడ్డారన్న ఆరోపణలు
- ఆయన తొలగించాలని కూటమి ఫిర్యాదులు
- సొంత కులం వారికి ఐఏఎస్‌లు ఇప్పించాలన్నది తపనపై విమర్శలు
- ఎన్నికల వరకూ ఆపాలని యుపీఎస్సీకి చంద్రబాబు లేఖ
- ఇప్పుడు ఏకంగా విశాఖ భూములపై జనసేన, టీడీపీ ఆరోపణలు
- సీబీఐతో విచారణకు కూటమి డిమాండ్
- జనసేన ఆరోపణలు ఖండించిన సీఎస్ జవహర్‌రెడ్డి
- ఆరోపణలతో సీఎస్ జవహర్‌రెడ్డి ఉక్కిరి బిక్కిరి



8లో

“ ఆయన రాష్ట్ర పాలనాధిపతి.. ప్రభుత్వ నిర్ణయాలను ఆయనే శాసిస్తుంటారు.. ఆయన పేరుపైనే ఉత్తర్వులకు ఊపిరిపోసుకుంటాయి.. ఎన్నికల సమయంలో ఆయనొక్కరిదే పెత్తనం. అలాంటి అధికారి పైనే శరపరంపరగా ఆరోపణల వెల్లువ.. సీఎం జగన్ సొంత జిల్లా, సొంత సామాజికవర్గం కావడంతో, విపక్షాలన్నీ కట్టుకట్టుకుని ఆయనపై విమర్శల వ ర్షం కురిపిస్తున్న వైనం.. సొంత సామాజికవర్గానికి చెందిన అధికారులకు, ఐఏఎస్ ఇప్పించేందుకు ఉబలాటపడుతున్నారన్న ఆరోపణలు. అసలు ఆయన ఆ సీట్లో ఉంటే ఎన్నికలు సక్రమంగా జరగవు కాబట్టి, తక్షణమే ఆయనను తప్పించాలని విపక్షాల పట్టు. ఇన్ని విమర్శలు.. ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ఆయనపై ఉన్నట్లుండి, కొడుకు కోసం ఉత్తరాంధ్రలో భూములు మింగేస్తున్నారంటూ వెల్లువెత్తుతున్న ఆరోపణలు. బహుశా.. ఏ పాలనాధికారిపైనా ఇన్ని ఆరోపణలు-విమర్శలు వచ్చి ఉండవు. ఇంతకూ ఏకకాలంలో, ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ పాలనాధిపతి పేరు1990 బ్యాచ్ ఐఏఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి. ఏపీ సీఎస్! ”

## కన్వీనర్ కోటాలోని వందశాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కాల్సిందే

- స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, మహానాడు:



తెలంగాణ రాష్ట్రం అవతరించి పదేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో వైద్య విద్య ప్రవేశాలకు సంబం ధించి స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు, మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోట సీట్లు 100% తెలంగాణ విద్యార్థులకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జూన్ మూడో వారంలో అడ్మిషన్ల

మిగతా.. 2లో






### మన పాటను పక్క రాష్ట్రం వాళ్ళు
## పాడటం ఏమిటి?


- జయ జయహే తెలంగాణకు కీరవాణి సంగీతం
- ఆక్షేపించిన తెలంగాణ సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ కవి అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ గీతాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రటించింది.

మిగతా.. 2లో

## రోహిణి కార్తె ప్రారంభం



3లో

## గాంధారి పాత్ర పోషిస్తున్న ఎన్నికల కమిషన్




5లో

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం



7లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 26, మే 2024



## ఉత్తరాంధ్రాలో రెండు వేల కోట్ల
# అస్సైన్డ్ భూములు కొట్టేసిన సీఎస్ జవహర్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

క్రితం విశాఖ వచ్చి భోగాపురం సమీక్ష అని బిల్డప్. జగనన్న పేదల ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శి విశాఖలోనే రెండు వేల కోట్ల భూములు కొట్టేస్తే మిగిలిన చోట్ల ఇంకెంతో? దేశంలో సివిల్ సర్వెంట్లు నిరాంతపోయేలా...రాజకీయ నేతలు షాక్ కు గురయ్యేలా... వేల కోట్ల భూ కుంభకోణానికి నెల రోజుల్లో పదవీ విరమణ చేయనున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కె.ఎస్. జవహర్ రెడ్డి తెరలేపారు,

ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాలలో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా విలువైన 400 ఎకరాల ఎస్.సి, బి.సి.ల అస్సైన్డ్ భూములను, కుమా రుడిని అడ్డంపెట్టి బినామీల పేరిట చేజిక్కిచుకున్నారు. మరో 400 ఎకరాలకుపైగా భూములను, ఆఘమేఘాల మీద రిజిస్ట్రేషన్ చేయిం చేందుకు యుద్ధప్రతిపదికన యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.

పోలింగ్ అనంతర హింసతో అట్టుడికిపోతూ కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఈ తరుణంలో జవహర్ రెడ్డి అవేవీ తనకు పట్టనట్టు విశాఖ వచ్చి, అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ల వ్యవహారాన్ని సమీక్షించి మరింత వేగంగా పనిపూర్తి అయ్యేలా తన అధికారంతో జీ వో 596 ను అడ్డం పెట్టుకొని క్రింది స్థాయి వారిపై ఒత్తిడి తీసుకు వచ్చారు.

నా ఎస్.సీలు, నా బీ.సీలు, నా ఎస్.టీ లు అని ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ వారిపై కపట ప్రేమను చూపించారు. ఆ సమయంలోనే వారి చేతుల్లో వున్న కొద్దిపాటి అసైన్డ్ భూములను భూ స్వాములు,రాజకీయనేతలు, అవినీతి అధికారుల పరం చేసే జీ.వొ 596 విడుదల చేశారు.

ఆజివో ప్రకారం అసైన్డ్ భూములను వారి వారసులకు, అనుభవదారులకు ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్ జారీ చేసి భూమి పై సర్వ హక్కులు కల్పించారు. అంటే సర్టిఫికేట్ జారీ అయితే భూములను 22ఎ నుంచి తప్పిస్తారు. ఈ మేరకు సెక్షన్ 35 ఆఫ్ 2023 పేరిట చట్టం చేశారు. దీంతో ఇష్టానుసారం గా అసైన్డ్ భూములను అమ్ముకోవచ్చు.

దీనినే ఆసరగా చేసుకొని జీ వో రాకముందే అసైన్డ్ భూములు ఎక్కువగా వున్న విశాఖ,విజయనగరం జిల్లాలపై కన్ను వేసి కుమారుడినే రంగంలోకి దింపారు. సుపుత్రుడు ఒక ముఠాను రంగంలోకి దింపి బెదిరించి ,భయపెట్టి తక్కువకు ఐదు,పది లక్షల రూపాయలకే ఎకరా చొప్పున కొన్ని వందల ఎకరాలకు అగ్రిమెంట్లు చేసుకొన్నారు.

బహిరంగ మార్కెట్ లో ఎకరా రెండు కోట్లు కు పైగా ఉన్న చోట కూడా, ఎకరా ఐదారు లక్షలకే జవహర్ ముఠా ఒప్పందాలు చేసుకొని అడ్వాన్సులు ముట్టజెప్పింది. వైసీపీ ప్రభుత్వం రాదన్న భయంతో హడావుడిగా రిజిస్ట్రేషన్లు.

పోలింగ్ వరకూ ఈ భూముల గురించి పెద్దగా పట్టించుకోని జవహార్ రెడ్డి ముఠా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ విదేశీయానానికి వెళ్లగానే మరే ఏ పని లేనట్టు పూర్తిగా వీటి రిజిస్ట్రేషన్ల పైనే వున్నారు. వారం పది రోజుల్లో కౌంటింగ్ కు నాలుగు రోజుల ముందే ఈ భూముల రిజిస్ట్రేషన్ పూర్తిచేసేందుకు విశాఖ, విజయనగరం అధికారులపై తీవ్ర వత్తిడి తీసుకు వచ్చి అర్ధరాత్రి వరకూ పనులు చేయిస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వం తిరిగి రాకపోతే తనను వెంటనే పదవిలోనుంచి తప్పించే ప్రమాదం ఉందని గ్రహించిన జవహర్ రెడ్డి రాష్ట్ర పాలనను పక్కన పెట్టి, అమరావతినుంచి ఈ వ్యవహారాలను సమీక్షించడం మీదే సమయం వెచ్చిస్తున్నారు.

భోగాపురం విమానాశ్రయం కేంద్రంగా.. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టూ వందల ఎకరాల్లో వున్న అసైన్డ్ భూములపై జవహర్ రెడ్డి కన్నేశారు. విమానాశ్రయం ఏడాదిలో పూర్తి కానున్నందున ఆ చుట్టు పక్కల భూములకు మంచి డిమాండు వుంటుందన్న భావనతో వాటిని చేజిక్కించుకొన్నారు.

భోగాపురం విమానాశ్రయానికి దగ్గరలో వున్న విజయనగరం జిల్లా పరిధిలో పూసపాటిరేగ, డెంకాడ, నాతవలసలలో పెద్ద సంఖ్యలో భూములు రిజిస్ట్రేషన్లు ప్రస్తుతం జరుగుతున్నాయి.

వీటితో పాటు విశాఖ జిల్లా పరిధిలోని అత్యంత విలువైన ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల్లో వందలాది ఎకరాలను జవహార్ రెడ్డి టీం చేజిక్కించుకొంది.

గుడిలోవ,గండిగుండం, తర్లువాడ, గిరజాల, రామవరం, రావాడ, రావివలస, ముక్కాం, సవరవల్లి, తూడెం, బీ టీ కల్లాలు,భీమ ధొరపాలెం, ఐనాడ కనమాం తదితర గ్రామాల్లో జవహార్ రెడ్డి వత్తిడితో వందల ఎకరాలు చేతులు మారి రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి.

వైసీపీ నేతలు రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి ముఠా, మంత్రి మేరుగు నాగార్జున ముఠా, సీఎం సతీమణి వైఎస్ భారతి పేరిట ఒక ముఠా ఈ ప్రాంతాల్లో భూములను చేజిక్కిచుకొన్నాయి.

ఈ ముఠాలను తాజాగా జవహర్రెడ్డి ముఠా డామి నేట్ చేసింది. అప్పుడు వీరు అడ్వాన్సులు ఇచ్చిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ఇప్పుడు చకచకా జరిగిపోతున్నాయి.


విజయసాయి రెడ్డి,మంత్రి నాగార్జున నుంచి జవహర్ రెడ్డి వరకూ ఎంతో మంది అధికార పెత్తనంతో దళితులను బి. సి లను భయపెట్టి భూములు కాజేశారు. ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని అక్రమంగా, అన్యాయంగా జరుగుతున్న అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్లు నిలిపి వేయాలని కోరుతున్నాం. మార్చి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి. వేల కోట్ల అసైన్డ్ భూములు కొట్టేసిన వైసీపీ నేతలు, ఐ ఏ ఎస్ లపై సీబీఐ విచారణ జరపాలి.

# తెలంగాణ కాంగ్రెస్ గద్దెపై సీతక్క?

(మొదటిపేజీ తరువాయి..)

వర్గానికి ఎక్కువ పదవులు దక్కుతాయి. అప్పుడు.. ఇప్పటివరకూ రేవంత్ అనుచర వర్గంగా పేరున్న వారికి పదవులు ఆ స్థాయిలో దక్కవు. ఫలితంగా పార్టీపై రేవంత్ ముద్ర క్రమంగా తగ్గిపోతుంది.

ఈ కూడికలు-తీసివేతలూ, ఇతర అంశాలను బేరీజు వేసుకున్న తర్వాతనే రేవంత్‌రెడ్డి.. తన వర్గీయురాలయిన సీతక్కను, పీసీసీ గద్దెపై కూర్చోబెట్టాలన్ననిర్ణయానికి వచ్చినట్లు



చెబుతున్నారు. నిజానికి సీనియర్ నేత, పార్టీ కష్టకాలంలో కూడా వేరే పార్టీకి వెళ్లకుండా పార్టీనే నమ్ముకున్న మహేష్‌కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శిగా పనిచేసిన మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్ పేర్లు తొలుత పీసీసీ చీఫ్ రేసులో వినిపించాయి. మహేష్‌కు రేవంత్ వర్గంగా పేరున్నప్పటికీ, కే సీఆర్ హయాంలో ఆ పార్టీని బాగా ఎదుర్కొన్నారు. ఆయనపై అందరికీ సానుభూతి ఉంది. ఇక మధుయాష్కీకి రాహుల్‌గాంధీతో సత్సంబంధాలే ఉన్నాయి. ఆయన కూడా పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన నాయకుడే. గత ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతి ఉంది.

అయినప్పటికీ.. రేవంత్‌రెడ్డి మంత్రి సీతక్కవైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఆమె పీసీసీ చీఫ్ అయితే తన వ్యూహాలు-నిర్ణయాల అమలుకు, ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నది రేవంత్ భావనగా కనిపిస్తోంది. పైగా ఆమెకు పార్టీలో సొంత వర్గమంటూ లేదు కాబట్టి, అది రేవంత్‌కు కలసివచ్చే అంశం. మహిళ పైగా గిరిజనురాలు కాబట్టి, సీనియర్లు కూడా స్వరం పెంచే అవకాశాలు ఉండవు. పంచాయితీలకు అవకాశాలు తక్కువ. దానితో రేవంత్ తన పదవీకాలం ముగిసేలోగా పార్టీపరంగా, తనకు ఇబ్బందులు-అవరోధాలు-వ్యతిరేకత లేకుండా చూసుకునేందుకు వెసులు బాటు ఉంటుంది. ఈ వ్యూహంతోనే ఆయన, సీతక్క పేరు పీసీసీ చీఫ్‌కు ప్రతిపాదించినట్లు పార్టీ వర్గాలు చెబతున్నాయి.

కాగా రేవంత్ ప్రతిపాదనలకు నాయకత్వం నుంచి, పెద్దగా వ్యతిరేకత వ్యక్తం కాకపోవచ్చని పార్టీ వర్గాలు చెబు తున్నాయి. నిజానికి కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో, సీఎంకు సరిసమాన నేతకు పీసీసీ పగ్గాలిస్తుంటుంది. ఎందుకంటే సీఎం ఎదగకూడదన్న, విభజించి పాలించే వైఖరి. ఇద్దరూ తన వద్దకే రావాలన్న రాజకీయ తంత్రం. అందుకే కాంగ్రెస్ అధికారంలో ఉన్న చాలా రాష్ట్రాల్లో, సీఎంలకు-పీసీసీ చీఫ్‌లకూ పడదు. మరి తెలంగాణలో కూడా ఆ సూత్రం అమలుచేస్తుందా? లేదా అన్నదే అందరి సందేహం.

ఆ రకంగా కాంగ్రెస్ నాయకత్వం ఎవరికీ అధికారం ఇవ్వకుండా తంపులు పెట్టి తమాషా చూసే పాత సంప్రదాయాన్ని ఇంకా కొనసాగిస్తోంది. అయితే ఇప్పుడు కష్టాల్లో ఉన్న కాంగ్రెస్‌ను 'అన్ని విధాలా ఆదుకుంటుందన్న'ది రేవంత్‌రెడ్డి మాత్రమే. రాహుల్‌గాంధీ కూడా ఆయనంటే ఫిదా అవుతున్నారు. తెలంగాణ ఇన్చార్జి కూడా రేవంత్‌పై సానుకూలంగానే ఉన్నారు. ఇంకెవరైనా ఢిల్లీ పార్టీ సీనియర్లు జోక్యం చేసుకుని, అడ్డుపుల్లలు వేయకపోతే.. రేవంత్ కోరుకున్నట్లు.. సీతక్క పీసీసీ చీఫ్ కావడానికి పెద్ద అవరోధాలు లేవన్నది కాంగ్రెస్ సీనియర్ల విశ్లేషణ.

కాగా పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత మంత్రివర్గ విస్తరణ చేసేందుకు రేవంత్ సిద్ధమవుతున్నారు. అటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కూడా పూర్తి అవుతుంది. ఈ ఫలితాల తర్వాత, తమ జిల్లాల్లో ప్రతిభ కనబరచని మంత్రులను తొలగించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



## ఎమ్మెల్సీ ఉపఎన్నికపై
# సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

- సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు
- తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషి చేయాలని పిలుపు

హైదరాబాద్, మహానాడు:
నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ ఉపఎన్నికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీలు పూర్తిగా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచాయి. ఆ పార్టీల ప్రతినిధులు సమావేశంలో పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివ రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం బతకా లంటే తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలవాలని సీపీఐ నాయకులకు పిలుపునిచ్చారు. పొత్తులో భాగంగా సీపీఐగా కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రాం మాట్లాడుతూ బీజేపీ, బీఆరెస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మా మద్దతు కాంగ్రెస్‌కు ఉంటుం దని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్పు కోసం అందరం కలిసి కాంగ్రెస్‌ను గెలిపిం చాలని, కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని జన సమితి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

సీపీఎం నాయకుడు ఎస్.వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఎం కూడా కాంగ్రెస్‌కు మద్దతు పలు కుతుందన్నారు. ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకు ని ఓటు వేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు.

# ఒకే గొడుకు కిందకు విపత్తు నిర్వహణ వ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి..)

హెచ్చరించారు. పూడిక తీసిన చెత్తను సమీప ప్రాంతాలకు తరలించాలని, క్వారీ ఏరియాలను గుర్తించి ఆ ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఓపెన్ సెల్లార్ గోతుల దగ్గర చర్యలు చేపట్టాలి

కోడ్ ముగిసిన తరువాత ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఓపెన్ సెల్లార్ గుంతల వద్ద ముందు జాగ్రత్త గా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, వాటికి బారికేడిరగ్ ఉండేలా చూడాలని తెలిపారు. వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతా ల్లో శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని, కంటోన్మెంట్ ఏరియాలో నాళాల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టండి.. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించండి. సమస్యాత్మక నాళాల వద్ద అవసరమైతే ప్రతిరోజు క్లీనింగ్ చేపట్టాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. విద్యుత్ నిర్వహణ సరైన విధంగా ఉండేలా ఆ శాఖ అధికారులు చూడాలని కోరారు. హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరిస్తే సహించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. పనిచేసే వారిని ప్రోత్సహించి ఉన్నత స్థానం కల్పిస్తామని తెలిపారు.

# మన పాటను పక్క రాష్ట్రం వాళ్ళు పాడటం ఏమిటి?

(మొదటిపేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో ఆ పాటను ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణికి ఇవ్వాలన్న నిర్ణయంపై తెలంగాణ సినీ మ్యుజీషియన్ అసోసియేన్ ఆక్షేపణ వ్యక్తం చేసింది.
పక్క రాష్ట్రానికి చెందిన కీరవాణికి ఆ బాధ్యతలు అప్పగించడం అంటే తెలంగాణను అవమానించడ మేనని స్పష్టం చేసింది. అసలు గత కేసీఆర్ ప్రభు త్వమే ఆ పాటను రాష్ట్ర గీతంగా ప్రకటిస్తే బాగుం డేదని, కానీ గత సర్కారు ఆ విషయంలో తప్పు చేసిందని వ్యాఖ్యానించింది. తెలంగాణలో ఎంతో మంది కళాకారులున్నందున, వారికే ఆ అవకాశం ఇచ్చి చేసిన పొరపాటు సరిదిద్దుకోవాలని కోరింది.
జయ జయాహే తెలంగాణ.. పాటకి సంగీత దర్శకులు కీరవాణి సంగీతాన్ని అందించమని కోరటం చారిత్రక తప్పిదం అవుతుంది.. తెలంగాణ అస్తిత్వం మీకు తెలియంది కాదు, తెలంగాణ ఉద్యమం ఎందుకు వచ్చిందో మీకు తెలియంది కాదు, మన ఉద్యోగాలు మనకే రావాలి, మన అవకాశాలు మనకే కావాలి అనే నినాదంతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది.. సకల జనుల సహకారంతో ఎంతో మంది అమర వీరుల త్యాగ ఫలంగా ఏర్పడింది మన తెలంగాణ రాష్ట్రం.. ఇంతటి ఖ్యాతి గడించిన మన రాష్ట్ర గీతాన్ని పక్క రాష్ట్రాల వాళ్ళు పాడటమేంటి..?

అలా చేయడం అంటే మన తెలంగాణ కళాకారులని అవమానించడమే అవుతుంది.. ఎంతో ప్రతిభావంతులు మన తెలంగాణాలో ఉన్నారు.. మన తెలంగాణ కళాకారులకు ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చి తెలంగాణ కళాకారులకి గౌరవాన్ని ఇస్తారని ఆశిస్తున్నాం.

## కన్వీనర్ కోటాలోని వందశాతం సీట్లు
# తెలంగాణ విద్యార్థులకు దక్కాల్సిందే

(మొదటిపేజీ తరువాయి..)

ప్రక్రియ మొదలవుతున్న క్రమంలో ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టత ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలి. లేదంటే వైద్య విద్య చదివే అవకాశాలను తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా కోల్పోతారు.

తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 1,900 సీట్లు ఉన్నాయి. ఇందులో 15 శాతం అన్ రిజర్వుడు కోటా అంటే 280 సీట్లు తెలం గాణ విద్యార్థులు నష్టపోతారు. దీంతోపాటు నిమ్స్ సహా ఇతర మెడికల్ కాలేజీల్లోని దాదాపు 150 పీజీ సీట్లు కోల్పోతారు.

ఎంబీబీఎస్/పీజీ అడ్మిషన్ల ప్రక్రియ సమీపిస్తున్న ప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమైన విషయా లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటం దురదృష్టకరం. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నది. ప్రభుత్వ తీరుతో తల్లి దండ్రులు, విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు 2014 నుండి కన్వీనర్ కోటాలో 15% సీట్లకు తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సైతం పోటీపడే వెసులుబాటు కల్పించారు. ఇదే విధానం కొనసాగితే, 2014 తర్వాత ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీల్లో కూడా 15శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల దాదాపు 520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని నివారించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం, అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేసింది.

దీనికోసం, AP రీఆర్గనైజషన్ ఆక్ట్ మరియు ఆర్టికల్ 371D నిబంధనలకు లోబడి తెలంగాణ స్టేట్ మెడికల్/ డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్ కు సవరణ చేస్తూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం, 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేయడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ విద్యార్థులకు 520 మెడికల్ సీట్లు అదనంగా లభించాయి.

అయితే ప్రస్తుతం జూన్2 తో విభజన చట్టానికి కాలం చెల్లుతుందటంతో పాత మెడికల్ కాలేజీలోని 100% కన్వీనర్ కోటా సీట్లను కూడా తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు చేరువ చేయడంతో పాటు, తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించారు.

తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేర్పించింది నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం. దీంతో తెలంగాణలో 2850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే, ఇప్పుడు 8340 సీట్లకు పెరిగింది.

ఎంబీబీఎస్, పీజీ సహా ఇతర వైద్య విద్య అభ్యసించాలనుకునే తెలంగాణ బిడ్డలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే, స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాలి. కన్వీనర్ కోటాలోని 100% సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చూడాలి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని డాక్టర్ కావాలనుకునే వైద్య విద్యార్థుల అవకాశాలు మెరుగుపరచాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 26, మే 2024

# రోహిణి కార్తె ప్రారంభం

**(పుల్లార్కాట్ దిలీప్)**

ఈ సంవత్సరం ఋతుపవనాల వలన రోహిణి కార్తె ప్రభావం ప్రజలపై ఉండకపోవచ్చు రోహిణి కార్తే వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోకండ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ



ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దినదిన ప్రవర్దనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు. మామములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి.

మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఏలా ఉంటుందో గమనిద్దాం. తేదీ. ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది.రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి.

ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం, మజ్జిగా , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది. మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు.

నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి , తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం.

ముఖ్యంగా సాటి జీవులైన పశు, పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి. ఇలాంటి సంఘ సేవా కార్యక్రమాలు చేయడం వలన మీకున్న గ్రహభాదలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది. అంతే కాకుండా మీకు మీ కుటుంబ సభ్యులకు ఎంతో పుణ్యఫలం దక్కి అంతా మంచి జరుగుతుంది.

# బ్రిటన్‌లో ఆర్థిక సంక్షోభం మధ్య ఎన్నికలు

**(రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి)**

పార్లమెంటరీ ప్రాజాస్వామ్యానికి మాతృకగా పరిగణించే ఇంగ్లండ్‌లో ఆర్థిక సంక్షోభం మధ్య ఎన్నికలు జరగబోతు న్నాయి. భారత పార్లమెంటు ఎన్నికల ఫలితాలు వెలువడిన (జూన్ 4) నెల రోజులకు అంటే వచ్చే జులై 4న బ్రిటిష్ హౌస్ ఆఫ్ కామన్స్‌లోని మొత్తం 650 సీట్లకు పోలింగ్ నిర్వహించడానికి ఇంగ్లండ్ రాజు నుంచి చార్లెస్ 3 నుంచి అనుమతి తీసుకున్నారు భారత సంతతికి చెందిన యునైటెడ్ కింగ్ డమ్ (యూకే) ప్రధాని రిషి సునాక్.

దాదాపు రెండు పార్టీల వ్యవస్థ స్థిరపడిన ఇంగ్లండ్‌లో 2010 నుంచీ కన్సర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. ఇండియాలో కాంగ్రెస్ పార్టీ మాదిరిగానే ఇంగ్లండ్ లో సుదీర్ఘ చరిత్ర (190 ఏళ్లు) ఉన్న పార్టీ కన్సర్వేటివ్ పార్టీ. ఈ పార్టీకి తన పూర్వ రూపమైన టోరీ పార్టీ అని కూడా పేరుంది. ప్రస్తుత బ్రిటిష్ పార్లమెంటు పదవీకాలం 2025 జనవరి వరకూ ఉన్నా దేశాన్ని సంక్షోభం నుంచి కాపాడడానికి ప్రజల మద్దతు కోసం ముందస్తు ఎన్నికలు జరిపించడానికి ప్రధాని సునాక్ నిర్ణయించడం విశేషం.

బుధవారం యూకే రాజు మూడో చార్లెస్‌తో మాట్లాడి పార్లమెంటును రద్దుచేయించి, ఎన్నికలు జరిపించడానికి ప్రధాని అనుమతి తీసుకున్నారు. 124 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రస్తుత ప్రతిపక్షం లేబర్ పార్టీ చివరి ప్రధాని గోర్డన్ బ్రౌన్ నుంచి కన్సర్వేటివ్ పార్టీ ఇంగ్లండ్ లో అధికారం హస్తగతం చేసుకున్నపటి నుంచి ఇప్పటి వరకూ ఈ 14 సంవత్సరాల్లో సునాక్ సహా ఐదుగురు ప్రధానులు మారారు. 2010 మేలో డేవిడ్ కేమరూన్ తో మొదలైన కన్సర్వేటివ్ పార్టీ హయాంలో ఆయన తర్వాత వరుసగా థెరిసా మే, బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్, రిషి సునాక్ ప్రధాని పదవి చేపట్టారు.

ఈ ఐదుగురులో డేవిడ్ కేమరూన్ ఎక్కువ కాలం (2010–2016 మధ్య 6 ఏళ్ల 64 రోజులు) అధికారంలో ఉన్నారు. ఆయన తర్వాత కన్సర్వేటివ్ పార్టీకే చెందిన థెరిసా మే, బోరిస్ జాన్సన్ చెరో మూడు సంవత్సరాలు ప్రధాన మంత్రి పదవిలో కొనసాగారు. హౌస్ ఆఫ్ కామన్స్ పదవీకాలం గరిష్ఠంగా 5 ఏళ్ల వరకూ ఉంటుంది.

**వివాదాస్పద ప్రధాని బోరిస్ జాన్సన్ హయాంలో టోరీ పార్టీకి భారీ మెజారిటీ!**

ఒక తాత వైపు నుంచి టర్కీ కుటుంబ నేపథ్యం ఉన్న బోరిస్ జాన్సన్ హయాంలో కిందటిసారి 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీకి మెజారిటీ (365 సీట్లు) లభించింది. అయితే, కొవిడ్–19 నిబంధనలు ఉల్లంఘించి విందులో పాల్గొన్నారనే కారణంగా 2022 సెప్టెంబర్ మొదటి వారం జాన్సన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆయన తర్వాత ప్రధాని అయిన మూడో మహిళా నేత లిజ్ ట్రస్ ఒక ప్రభుత్వ సంక్షోభం వల్ల 50 రోజులకే రాజీనామా చేశారు. ఇలా ఆమె బ్రిటన్ చరిత్రలో అతి తక్కువ కాలం



ప్రధానిగా ఉన్న నేతగా రికార్డుకెక్కారు.

అనుకోని పరిస్థితుల్లో 2022 అక్టోబర్ 25న ఇంగ్లండ్ ప్రధాని పదవి చేపట్టిన తొలి హిందువుగా చరిత్ర సృష్టించిన రిషి సునాక్ ది పంజాబీ కుటుంబ నేపథ్యం. ఆయన భారత ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ స్థాపకుడు ఎన్.ఆర్.నారాయణమూర్తి, సుధా మూర్తిల అల్లుడనే విషయం తెలిసిందే. తన సంపదకు తోడు భార్య అక్షత ఆస్తి తోడవడంతో యూకేలో రాజు మూడో చార్లెస్ కన్నా ఎక్కువ సంపద ఉన్న వ్యక్తిగా ఇటీవల సునాక్ వార్తల్లో నిలిచారు. గతంలో ప్రపంచ అగ్రశ్రేణి ఆర్థికవ్యవస్థల్లో ఐదో స్థానంలో ఉన్న ఇంగ్లండ్ గతేడాది ఆ హోదాను కోల్పోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది.

సునాక్ ప్రధాని పదవి చేపట్టిన 2022 అక్టోబర్ నెలలో దేశంలో 11 శాతం దాటిన ద్రవ్యోల్బణాన్ని కన్సర్వేటివ్ సర్కారు సగానికి తగ్గించగలిగింది. అయితే, 2023 చివర్లో సాంకేతికంగా ఆర్థిక మాంద్యంలోకి ఇంగ్లండ్ ప్రవేశించడంతో కన్సర్వేటివ్ పార్టీ విధానాలపై ఇంగ్లిష్ ప్రజల్లో అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన లేబర్ పార్టీకి ఇప్పుడు మెజారిటీ ప్రజల సానుకూలత ఉన్నట్టు సర్వేలు సూచిస్తున్నాయి. లేబర్ పార్టీ నేత కియర్ స్టార్మర్ (61) 2020 నుంచీ ప్రతిపక్ష నేతగా కొనసాగుతున్నారు. తాను అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కుటుంబ సంబంధ ఆర్థిక పరమైన వివాదాలతో పాటు, దేశంలో ఆర్థిక సంక్షోభాలను తట్టుకుని నిలబడిన 44 ఏళ్ల రిషి సునాక్ జులై 4 ఎన్నికల్లో తన పార్టీని మెజారిటీ దిశగా (650 సీట్లలో కనీసం 326) నడిపించి రెండోసారి ప్రధాని అవుతారా? అనేది మిలియన్ పౌండ్ల ప్రశ్నగా మారింది.

# ప్రజాస్వామ్య మృగాల మధ్య బ్రతుకుదామా?



ఎన్నికల కమీషనర్ గారికి,

ప్రజాస్వామ్యం లో గెలిచి, దానినే దాణాలా భావించి తిని బలిసి, మృగంలా మారి, "ఓటరు తీర్పునే నేలకేసి కొడుతుంటే"

మీ ఎన్నికల వ్యవస్థ చోద్యం చూస్తుంటే,..

సహించ లేని జనం తిరగబడితే..,

వారి మీదా రంకెలు వేస్తూ పొడుస్తుంటే..

తీరికగా వట్టి కేసులు కట్టి, బెయిలు తీసుకొనే వరకు మన వ్యవస్థలు ఆ మృగానికి రక్షణగా నిలిచాయా???

ఏమాత్రం ప్రజాస్వామ్యంపై మీ ఎన్నికల వ్యవస్థకు చిత్తశుద్ధి వున్నా.....,

బెయిలు రద్దుకు అప్పీల్ చెయ్యండి.

లేదంటే ఆ మృగం మీద తిరగబడిన ప్రజలనే అరెస్ట్ చేయించి, జైళ్లలో వేయించి ప్రజల ప్రాణాలను అలాగైనా కాపాడండి.

అలాంటి మృగాల కోసం మన వ్యవస్థలు వున్నాయని, ఈ ప్రజలు ప్రజాస్వామ్యం న్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నించి, మరెప్పుడూ ఇలా సహించలేని ఆలోచనలు చెయ్యరు.

నిర్ణయం మీది కమీషనర్ గారు.

ఒకే ఒక్క సారి ఆలోచించండి.

మన మీదో.. మన బంధువుల మీదో వాహనాన్ని నడిపితే ఎలా వుంటుందో...

ఓటేసి పోలాల్లో దాక్కొనే దౌర్భాగ్య పరిస్థితిలో ఓటర్లుండడం ఎంత దయనీయం.

మృగాల చేత రంకెలు వేయిస్తూ.. ఓటర్లను పొడిచే ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను కట్టడి చేయలేని మనం, జనం సొమ్ములను జీతాలుగా తీసుకొంటూ ఈ పదవుల్లో వున్నామా అని ఆలోచించండి.

ఇట్లు
ప్రజాస్వామ్య మృగాల మధ్య
బ్రతికే వున్న ఓ ఓటరు
– తీగల రవీంద్ర

# ఎలుకలే పిల్లిని తరిమినట్లుంది


- పిన్నెల్లి పరారీపై మాజీ ఐఏఎస్ పివి రమేష్ వ్యంగ్యాస్త్రం



**మాచర్ల, మహానాడు**

పోలింగ్ బూత్‌లోకి దౌర్జన్యంగా అనుచరులతో ప్రవేశించి ఈవీఎంను పగులకొట్టిన మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఇప్పటిదాకా కనిపించని వైనంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయనను ఆ సామాజికవర్గానికే చెందిన, ముగ్గురు ఐపిఎస్ అధికారులే కాపాడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రిటైర్డ్ ఐఏఎస్, జగన్ ప్రభుత్వ మాజీ సలహాదారు, డాక్టర్ పివి రమేష్ ఈ ఘటనపై ట్విట్టర్‌లో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పోలీసు–రెవిన్యూ అధికారుల పనితీరు చూస్తుంటే ఎలుకే పిల్లిని తరిమినట్లుంద"ని ఎద్దేవా చేశారు. పివి రమేష్ తన ట్వీట్‌లో ఏమన్నారనంటే...

"ఏపీలో కొంత మంది అధికారులు 24 గంటలూ ఎమ్మెల్యే సేవలో తరిస్తున్నారు. లంచాల ముందు బాధ్యతలు చిన్నబోతు న్నాయి. పోలింగ్ రోజు అంగ, అర్ధ బలమే పని చేసింది. అధికారులు బాధ్యత మరిచి ఎమ్మెల్యేకు సలాం చేశారు. రాజ్యా ధిపత్య జాడ్యం క్యాన్సర్‌లా పాకిపోతోంది. ప్రశ్నిద్దామన్నా.. మాఫియా రాజ్యంలో ఆ ధైర్యం చేసేదెవరు? ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం" అని పోస్టులో పేర్కొన్నారు.




# ఇంటిపేరులో సాని

పెమ్మసాని, చలసాని, మేడసాని, పోసాని వంటి ఇంటిపేర్లు కమ్మవారిలోనూ, ముద్దసాని, కాటసాని, గంగసాని, శూరసాని వంటి ఇంటిపేర్లు రెడ్డివారిలోనూ, ఇంకా బలిజలు, పెరిక బలిజల వంటి అనేక కులాల్లో బొమ్మసాని, కందసాని, ముప్పసాని, శిరసాని, సందసాని, సోమసాని, సుగసాని వంటి ఇంటిపేర్లు తరచుగా వినబడుతుంటాయి. చలసాని అశ్వనీదత్, మేడసాని మోహన్, పోసాని కృష్ణమురళి, ముద్దసాని దామోదర్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితరుల పేర్లు మనకి సుపరిచితమే. సాని అంటే వాడుకలో అశ్లీలమైన అర్థం ఉంది. మరి ఇంటిపేర్లలో ఇలా సాని అని ఎందుకు వాడుతున్నారు ?

ఇక్కడున్న సాని అసలు రూపం సాహిణి. సాహిణి అంటే రౌతు. గుర్రమెక్కి పోరాడే యుద్ధవీరుడ్ని సాహిణి అంటారు. నార్త్ ఇండియాలో ఉన్న "సహానీలు" కూడా అటువంటి అశ్వయుద్ధ వీరులే. ఈ ఇంటిపేర్లలో ముందున్న భాగం వ్యక్తిపేరు. రెండో భాగం సాహిణి అని వృత్తిని సూచిస్తుంది. వాడుకలో చలమ–సాహిణి చలసానిగా, కాటమ–సాహిణి కాటసానిగా, గంగన–సాహిణి గంగసానిగా రూపాంతరం చెందాయి.

పెమ్మ–సాహిణి లో పెమ్మె(పెరిమె) అంటే ప్రసిద్ధి చెందిన అని అర్థం. పెమ్మెసాహిణి కాస్తా పెమ్మసాని అయింది. మిగతా



ఇంటిపేర్లు కూడా ఇలానే మార్పు చెందాయి. వీరంతా కాకతీయ, విజయనగర, మధుర, తంజావూరు సామ్రాజ్యాల సైన్యంలో పనిచేసిన యుద్ధవీరులు. అమర నాయంకరులు. వారి తర్వాత తరాలకు ఈ ఇంటిపేర్లు సంక్రమించాయి.

ఈ మధ్య వెధవలు కొందరు ఇంటిపేరులో సాని ఉంది కనుక వక్రభాష్యాలు అంటగడుతూ, సోషల్ మీడియాలో ఇతర కులాల మీద హేళనగా పోస్టులు రాస్తూ శాడిజాన్ని ప్రదర్శిస్తున్నారు. అటువంటి నీచులకి ఇటువంటి సరైన చారిత్రిక, భాషాపరిజ్ఞానంతో బుద్ధి చెప్పండి. వారి దుష్ప్రచారాన్ని ఎదుర్కొనండి.

**- అడుసుమల్లి సుబ్బారావు**



# బిజెపికి మత రాజకీయాలే ఎజెండా

- ఎన్నికల్లో గెలుపు ఇండియా కూటమిదే
- మోడీ అబద్ధాలకోరు
- పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ధరంకోట్ :**

హిందూ, ముస్లిం పేరిట మత రాజకీయాలు చేయడం తప్ప బిజెపికి మరో ఎజెండా లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆరోపించారు. శనివారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ నియోజకవర్గం పరిధిలోని మొగ, ధరంకోట్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు సమావేశాల్లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఇండియా కూటమి ఏర్పడింది దానికి అనుగుణంగానే పోరాడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వివరించారు. దేశంలో కొద్దిమంది తన మిత్రులు మాత్రమే ధనికులుగా మిగిలిన వాళ్లంతా పేదవారిగా మిగిలిపోవాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని డిప్యూటీ సీఎం ఆరోపించారు. బిజెపి మరోసారి గెలిస్తే రాజ్యాంగం అంతమవుతుంది.



అప్పుడు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ఉండవు, ద్రవ్యోల్బణం, ధరలు పెరుగుతాయి రిజర్వేషన్లు రద్దు చేస్తారని తెలిపారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి ముందంజలో ఉందని అన్నారు. గత పది ఏళ్లలో మోడీ ఎన్నో హామీలు ఇచ్చారు కానీ వాటిని నెరవేర్చలేదు అందుకే ఈసారి ప్రజలు ఇండియా కూటమికి మద్దతుగా నిలిచారని తెలిపారు. మోడీ పెద్ద అబద్దాలకోరు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, ప్రతి ఒక్కరి అకౌంట్లోరూ. 15 లక్షలు జమ చేస్తానని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని అబద్ధాలు చెప్పారని దుయ్యబట్టారు.

# వర్షాకాలం జాగ్రత్తలపై రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, మహానాడు:** కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీసు, ఇతర విభాగాల అధికారులతో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. రాబోయే వర్షాకాలానికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. ఈ సమావేశం లో పోలీస్, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, విద్యుత్, వాతావరణ శాఖ అధికారులతో పాటు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024

## గన్‌పౌడర్ ఫ్యాక్టరీలో పేలుడు

- **17 మంది దుర్మరణం**

**చత్తీస్‌ఘడ్:** ఛత్తీస్‌గఢ్‌లో ఈరోజు ఉదయం ఘోరం జరిగింది. బెమెతారా జిల్లా బెర్లా బ్లాక్‌లోని బోర్సీ గ్రామంలో గన్‌పౌడర్ తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 17 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఒక్కసారిగా పేలుడు సంభవించ డంతో బిల్డింగ్ మొత్తం కుప్పకూ లింది. దాంతో పరిశ్రమలో పనిచే స్తున్న కార్మికులంతా భవన శిథిలాల కింద చిక్కుకు న్నారు. ఫ్యాక్టరీలో పేలుడు శబ్ధం వినిపించగానే స్థానికులు ఉలిక్కిపడ్డారు.

పోలీసులు 17 మృతదేహాలను శిథిలాల నుంచి బయటికి తీసి పోస్టుమార్టానికి పంపించారు. పలువురు తీవ్రంగా గాయపడ టంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



## జవహర్ రెడ్డిది నీతి మాలిన చర్య

- **దళితుల భూమిని అప్పనంగా సీఎస్ కుమారుడికి కట్టబెట్టేందుకే జీవో నెం.596 విడుదల చేసిన సీఎస్**
- **దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు ఈ ప్రభుత్వంలో సీఎస్ కుమారుడి భూదోపిడి ఉన్నది**
- **ఎన్నికల కమిషన్ వెంటనే జవహర్ రెడ్డి పాస్ పోర్టును సీజ్ చేసి, ఎయిర్ పోర్టులన్నిటినీ అలెర్ట్ చేసి అతనిపై నిరంతర ఇంటెలిజెన్స్ నిఘా పెట్టాలి**
- **CBI దర్యాప్తుకు ఆదేశించి విశాఖపట్టణం భూభాగోతాలపై విస్తృత విచారణ జరిపించాలి**
- **తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

**మంగళగిరి,మహానాడు:**

దొంగలు, దొంగలు ఊర్లు పంచుకున్నట్లుగా జగన్ రెడ్డి గ్యాంగ్ పేదల భూములను దోచుకొని, పంచుకుంటున్నారు. విశాఖలో దళితుల అసైన్డ్ భూములను సీఎస్ జవహర్ రెడ్డి కుమారుడు మింగాలని ప్రయత్నించడం మహాఘోరం. పేదవాడి భూమిని కొట్టేయడమే సీఎస్ జవహర్ రెడ్డి చట్టమా? సుమారు రూ.4 వేల కోట్లు విలువగల 800 ఎకరాల అసైన్డ్ భూముని తన కుమారిడికి అప్పనంగా కట్టబెట్టేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి జివో నెం.596 విడుదల చేయడం ఘోరాతిఘోరం.

రాష్ట్రంలోని IAS అధికారులకు ఆదర్శంగా నిలబడాల్సిన సీఎసే బరితెగించి భూభకాసురుని వేషం వేస్తే రాష్ట్రంలో న్యాయం చేసేదెవరు? అన్యాయం జరుగుతుందయ్యా... మాకు న్యాయం చెయ్యండి అని ఎవరినైతే వేడుకుంటామో అతనే అన్యాయాలు చేస్తుంటే ఇంకెవరికి చెప్పాలో అర్థం కావడం లేదు. పేదవారు, ఆకలి మంటతో ఉన్నారు కాబట్టి వారి ఇంటికి వెళ్ళి పెన్షన్ పంపిణీ చేయండని సీఎస్ జవహర్ రెడ్డిని మేము వేడుకున్నా... చస్తే చావనివ్వండి అన్నట్లు నిర్లక్షంగా సమాధానం చెప్పారు. పేద ప్రజల ఉసురుపోసుకోవడం వలనే సీఎస్ జవహర్ రెడ్డి భూభాగోతం బయటపడింది. ఇలా IAS, IPS అధికారులే దొంగతనాలు చేస్తే ఇక న్యాయం కోసం ప్రజలు ఎవరి కాళ్ళ పట్టుకోవాలి? ఉత్తరాంధ్రలో దాదాపు 60% భూములను కడప వాళ్లే కొట్టేశారు. కడప వాళ్లకి ఇక్కడ పనేంటని మంత్రి ధర్మాన కూడా అన్నారు.

పేద దళితులు(మాల, మాదిగలు) జీవనోపాధి కోసం ప్రభుత్వమిచ్చిన అసైన్డ్ భూములను మదించిన ఏనుగుల్లాంటి ఇటువంటి అధికారులు, వారి అండతో రాజకీయ నాయకులు కొట్టేయడం దుర్మార్గం, పాపం కూడా. గతంలో కూడా ఈనాటి ముఖ్యమంత్రి తండ్రి, తాత కూడా వేలాది ఎకరాల దళితుల భూములు దిగమింగి, సాక్షాత్తు శాసనసభలోనే అంగీకరించిన విషయం కూడా మనం చూశాం.

దళితుల భూములు కొనకూడదు, ఆక్రమించకూడదు అని చట్టాలున్నా ఎంతోమంది అధికారులు, బరితెగించిన రాజకీయ



పెద్దలు, డబ్బు మదంతో కొట్టుమిట్టాడుతున్న వారు దళితుల భూములను, వారి అవసరాలను ఆసరాగా తీసుకొని కొద్దో గొప్పో ధనాన్ని వాళ్ల ముఖాన కొట్టి... కోట్లు విలువు చేసే అసైన్డ్ భూములను దోచేశారు. ఆ దళితులు మాత్రం భూమి లేని పేదవారిగా మునుపటి స్థితిలోనే మ్రగ్గుతున్నారు.

రేపు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదివి చేపట్టిన వెంటనే అధికారాన్ని ఉపయోగించుకొని, దళితుల భూములను దండుకొని, వారికి అన్యాయం చేస్తున్న సీఎస్ జవహర్ రెడ్డి, వారు కుమారుల్లాంటి ఘరానా పెద్దలను వదలకుండా శిక్షించి, వారి వద్ద నుండి అసైన్డ్ భూములు స్వాధీనం చేసుకొని, రాష్ట్రంలోని పేదవారికి పంచాలని, అవసరమైతే అసైన్డ్ భూములను కొట్టేసిన భూబకాసురులపై 'ఒక కమిషన్' వేయాలని కూడా మా అధినేతను కోరుతాం.

సీఎస్ జవహర్ రెడ్డి ఈ రోజు నుండి ఏ ఫైల్ చూడకుండా, ముఖ్యంగా భూ వ్యవహారలకు చెందిన ఫైల్స్ చూడకుండా ఎన్నికల సంఘం కంట్రోల్ చేయాలి. విశాఖకు చెందిన ఏ అధికారి కూడా ఆయనను కలవకుండా నిరోధించాలి. దేశంలోని అన్ని ఎయిర్ పోర్టులను అలెర్ట్ చేసి సీఎస్ జవహర్ రెడ్డి విదేశాలకు పోకుండా పాస్ పోర్ట్‌ను స్వాధీన పరుచుకోవాలి. ఆయన కదలికలపై 'సరైన' నిరంతర ఇంటెలిజెన్స్ నిఘా పెట్టాలి.

ఈ భూభాగోతంపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, CBI' దర్యాప్తుకు ఆదేశించి, ఈ కేసులో పూర్తి నిజానిజాలు బయ టకు తీయాలి. దీనిలోని భూ కబ్జాదారులపైన, భూ దొంగలపైన కఠిన చర్యలు తీసుకోవాలి. జవహర్ రెడ్డి రిటైర్ కాకమునుపే విచారణ పూర్తి చేయాలి. శుప్త చేతనావస్థలో సీఎస్‌ను పెట్టి, ఆయనను విచారించి, ఆయన భూభాగోతాలను ప్రజలకు తెలియజేయాలి. గత ఐదేళ్లుగా విశాఖ, విజయనగరం జిల్లాల్లో జరిగిన భూ క్రయ విక్రయాలపై కూడా 'మరో కమిషన్' వేసి విచారణ జరిపించాలని చంద్రబాబును కోరుతాం.

## రైతుకి పొలంలో దొరికిన విలువైన వజ్రం

**కర్నూలు:**

కర్నూలు జిల్లాలో వజ్రాల వేటలో రైతు సక్సెస్ అయ్యారు. పొలం పనులు చేస్తున్న సమయంలో ఆయనకు ఓ వజ్రం దొరికింది. వెంటనే వ్యాపారులు వేలంపాట నిర్వహించగా, భారీ ధరకు ఓ వ్యాపారి దక్కించుకున్నారు. డబ్బులు, బంగా రాన్ని ఆ రైతుకు చెల్లించి వజ్రాన్ని వ్యాపారి దక్కించుకున్నారు. కర్నూలు జిల్లా ఒక్కటే మాత్రమే కాదు అటు అనంతపురం జిల్లాలోని పొలాలు, స్థలాల్లో కూడా ఈ వజ్రాల వేట కొనసాగుతోంది.

కర్నూలు జిల్లాలో వజ్రాల వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా జనాలు పొలాల్లో వజ్రాల కోసం గాలి స్తున్నారు.. ఈ క్రమంలో ఓ రైతును అదృష్టం వరించింది. పొలంలో పనులు చేస్తుండగా ఓ వజ్రం దొరికింది.. జీవితమే మారిపోయింది. కర్నూలు జిల్లా మద్దెకర మండలం హంప గ్రామంలో ఓ రైతు పొలం పనులు చేసుకుంటున్నాడు.



అతడికి పొలంలో ఓ వజ్రం దొరకగా.. పెరవలికి చెందిన వ్యాపారి వేలం పాటలో రూ.5 లక్షలు, రెండు గ్రాముల బంగారం రైతుకు ఇచ్చి ఆ వజ్రాన్ని దక్కించు కున్నాడు. అయితే బయట మార్కెట్‌లో ఆ వజ్రం విలువ ఇంకా ఎక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.

### జగన్ తాబేదారులుగా ఉన్న అధికారుల్లో

## ఇకనైనా మార్పు అవసరం

- **జగన్ రెడ్డి పాలన అంతా అరాచకం, కిరాతకం, దారుణం, హింసాత్మకం, రక్తపాతం**
- **నేనే ప్రభుత్వం.. నేనే రాజును అనేలా జగన్ పాలన**
- **దాడులు దౌర్జన్యాలతో ఎన్నికల్లో గెలవాలని కుట్ర**
- **టీడీపీ ఏజెంట్లను కిడ్నాప్ చేసి దాడి**
- **పట్టపగలే టీడీపీ నేతలను చంపేందుకు యత్నించిన వైసీపీ గుండాలు**
- **పులవర్తి నాని, జేసీ ప్రభాకర్‌తో పాటు అనే మంది టీడీపీ నేతలపై దాడులు**
- **వైసీపీ తాబేదారులుగా ఉన్న పోలీసులు టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు**
- **నిశబ్ధ విప్లవంతో జగన్ పాలనను పాతిపెట్టిన జనం**
- **జూన్ 4 తరువాత జగన్ పారిపోవడం ఖాయం**
- **టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి**

**మంగళగిరి,మహానాడు**

జగన్ రెడ్డి పాలన అంతా అరాచకం, కిరాతకం, దారుణం, హింసాత్మకమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. ఎన్.బి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి విమర్శించారు. నిలం సంజీవరెడ్డి లాంటి ఉత్తమ నేతలు పుట్టిన రాయసీమను రావణ కాష్టం చేశాడని మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో వారు మాట్లాడారు.

డా. ఎన్.బి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..నేనే ప్రభుత్వం నేనే రాజును అనేలా జగన్ పాలన ఉంది. అధికార దాహంతో దాడులు దౌర్జన్యాలతో ఎన్నికల్లో గెలవాలని జగన్ రెడ్డి కుట్ర చేశాడు. టీడీపీ ఏజెంట్లను కిడ్నాప్ చేసి దాడి చేశారు. పట్ట పగలే టీడీపీ నేతలను చంపేందుకు యత్నించారు. పులవర్తి నాని, జేసీ ప్రభాకర్ తో పాటు అనేక మంది టీడీపీ నేతలపై దాడులు చేసి రక్తపాతం సృష్టించారు.

టీడీపీ నేతలపై దాడు చేస్తే.. వైసీపీ తాబేదారులు ఉన్న పోలీసులు టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు. ఎన్నికల రోజు జరిగిన నిశబ్ధ విప్లవంతో జగన్ పాలలను జనం పాతిపెట్టారు. జూన్ 4 తరువాత జగన్ పారిపోవడం ఖాయం. పులవర్తి నానిపై పట్టపగలు కత్తులు, సమ్మెటలతో చంపాలని చూడటం దారుణం. రాయలసీమ చరిత్రలో సమ్మెటతో వ్యక్తిని చంపాలనుకోవడం ఇదే మొదటిసారి. పులవర్తి గన్ మెన్ అలర్ట్ కాకుంటే పులవర్తిని చంపేవారు.

వాళ్లే చంపడానికి వచ్చి మళ్లీ టీడీపీ నేతలపై కేసులు పెట్టారు. దాడికి సంబంధం లేని వారిపై కేసులు పెట్టారు. జగన్ కనుసన్నల్లో అధికారులు చాలా దారుణాలు చేశారు.. ఇకనైనా మరాలి. పెద్ది రెడ్డి నియోజకవర్గం పుంగనూరులోని బూరగమందలో 8 మంది టీడీపీ ఏజెంట్లను బహిరంగంగా కిడ్నాప్ చేశారు. ఇప్పటి వరకు కిడ్నాప్ చేసిన వారిపై కేసులు పెట్టలేదు. ఎమ్మెల్యే అభ్యర్థి చల్లబాబు, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఈ అరాచకాలపై ముందే ఫిర్యాదు చేసినా అక్కడి పోలీసులు పట్టించుకోలేదు. ఇది వరకు చంద్రబాబు అక్కడ పర్యటిస్తే రాళ్లతో కొట్టడమేకాక టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పులివెందుల సంస్కృతిని చిత్తురుకు తీసుకు వచ్చారు. రాష్ట్రాన్ని పులివెందులలా మార్చాలని చూశారు.



తాడిపత్రిలో జేసీ దివాకర్ రెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డిలపై సినిమా తరహాలో క్రైమ్ త్రిల్లర్ లాంటి దాడులు చేశారు. ఆధారాలు లేకుండా చేయాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై దాడి చేసి కంప్యూటర్లు పగలకొట్టారు. పోలీసులు బాష్పవాయువు ప్రయోగం చేశారు. ఆ బాష్పవాయువు ప్రయోగంతో ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రి పాలైయ్యారు. డీఎస్పీ చైతన్య పోలీసు అనేది మరిచిపోయి ఒక గుండాలా వైసీపీ తాబేదారుగా ప్రభాకర్ రెడ్డి ఇంట్లో ఉన్న వ్యక్తిపై దారుణంగా దాడి చేశాడు.

వైసీపీ మూకల దాడిని ఖండిస్తూ నిరసన చేపట్టిన టీడీపీ కార్యకర్తలపై మీడియాపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ఆ వ్యవస్థ దిగజారుడుతనానికి నిదర్శనం. ఓడిపోవడం ఖాయమని భావించిన వైసీపీ రౌడీ మూకలు.. చంద్రగిరి, పుంగనూరు, తాడిపత్రి నియోజకవర్గాల్లో టిడిపి కార్యకర్తలు, నాయకులపై దాడులకు పాల్పడ్డాడు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు మోహిత్ రెడ్డిలే దాడికి పురికొల్పారు. మోహిత్ రెడ్డి టీడీపీ నాయకులపై దాడికి ప్రోత్సహించినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

తాడిపత్రిలో వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి టీడీపీ నాయకుల ఇళ్లపై దాడులకు పాల్పడినా చర్యలు లేవు. అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో హఠాత్తుగా దాడిచేసి చితకబాధారు. ఇంట్లోని పనిమనుషుల్ని కూడా ఎత్తుకెళ్లారు. డీఎస్పీ చైతన్య లాంటి పోలీసు అధికారులు ఉన్నంత కాలం ప్రజాస్వామ్యంలో ప్రజలు బతకలేరు అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలి.

రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల విధానాన్ని వ్యక్తిగత విధానంగా మార్చిన ఘనత జగన్ రెడ్డిదే. రాజ్యాంగానికి పూర్తిగా వ్యతిరేకంగా జగన్ రెడ్డి నడుచుకున్నాడు. తానే ప్రభుత్వం, తానే రాజ్యం, తానే రాజు అన్నట్లు కొత్త నిర్వచనం తీసుకు వచ్చి తిరుపతి లాంటి శాంతి ప్రదేశంలో రక్తపాతం సృష్టించాడు ఈ రాక్షస జగన్. ఇటువంటి నీచనమైన పాలనను ప్రజలు ఎప్పుడూ చూడలేదు.

రాయలసీమలో ప్రజలు ప్రతిరోజు భయపడుతూ బ్రతుకుతున్నారు. ఈ భయం నుండే ఎన్నికల రోజు నిశబ్ధ విప్లవం పుట్టింది. వైసీపీ అరాచక పాలనను పాతిపెట్టేలా జగన్ ను గద్దె దించేలా ఓట్లు వేశారు. ప్రజాస్వామ్యాన్ని మంటగలిపిన జగన్ రెడ్డిని ప్రజలు ఓటు అనే ఆయుధంతో తరిమి కొట్టారు. జూన్ 4 ఇది స్పష్టం అవుతుంది. జగన్ రెడ్డికి ఇక రాజకీయ సన్యాసం తథ్యం.

## పోలీసులు ఎందుకు సాగిలబడుతున్నారు?



- **వారంతట వారు వస్తే తప్ప అరెస్టు చేయరా?**
- **జగన్‌రెడ్డి ఉన్నంతకాలం ఏమైనా ఒట్టుపెట్టుకున్నారా?**
- **వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు**

**వినుకొండ, మహానాడు:**

రౌడీలు, నేరగాళ్ల ముందు పోలీసులు ఎందుకు సాగిలబడు తున్నారు? కారంపూ డి ఘటనలో సీఐ నారాయణస్వామిపై దాడి చేసినా, పాల్వాయి గేటులో తెదేపా ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని ఎందుకు అరెస్టు చేయడం లేదని వినుకొండ కూటమి అభ్యర్థి జి.వి.ఆంజనేయులు ప్రశ్నించారు. హైకోర్టు కేవలం ఈవీఎం ధ్వంసం చేసిన ఒక్క కేసులోనే పిన్నెల్లికి రక్షణ కల్పించినా మిగిలిన నేరాలపై అతడిని ఇంతవ రకు అదుపులోకి తీసుకోకపోవడానికి కారణమేంటని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి ఉన్నంతవరకు వైకాపా రౌడీలు, గూండాల్ని పట్టుకో బోమని ఏమైనా ఒట్టు పెట్టుకున్నారా? అని ప్రశ్నించారు. పిన్నెల్లి సోదరులు వారంతట వారు వచ్చి మమ్మల్ని అరెస్టు చేయండి అంటే తప్ప పోలీసులు వాళ్ల వైపు కన్నెత్తి కూడా చూసేలా లేరని ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుభక్తిని పక్కన పెట్టకపోతే ఓట్ల లెక్కింపు సమయంలో జరిగే పరిణామాల్లో ప్రజలు, ప్రతిపక్షాల కు రక్షణ ఎవరో ఎన్నికల సంఘమే ఆలోచించాలని కోరారు.


## ఆరోపణలపై స్పందించిన సీఎస్ జవహర్‌రెడ్డి

- **అసైన్డ్ భూముల కొనుగోలు నిరాధారం**
- **పీతల మూర్తి క్షమాపణ చెప్పాలి**
- **లేకుంటే చట్టప్రకారం క్రిమినల్ చర్యలు**

**అమరావతి:**

పీతల మూర్తి తనపై చేసిన ఆరోపణలపై సీఎస్ జవహర్‌రెడ్డి స్పందించారు. విశాఖ పరిసరాల్లో తాను, తన కుటుంబసభ్యులు ఎలాంటి అసైన్డ్ భూములు కొనుగోలు చేయలేదని, ఆయన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని కొట్టిపడేశారు. ఓ వివాహంలో పాల్గొనేందుకు విశాఖ వెళ్లాను. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను పరిశీలించాను.

అసైన్డ్ భూములను కొట్టేశానన్న ఆరోప ణలను ఖండిస్తున్నట్లు తెలిపారు. తన కుమారుడు గత ఐదేళ్లలో విశాఖకు, ఉత్తరాంధ్రలో ఏ జిల్లాకు వెళ్లలేదని వివరించారు. కార్పొరేటర్ మూర్తియాదవ్ ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని, మీడియా ముందు క్షమాపణ చెప్పకుంటే చట్టప్రకారం క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను ఉద్దేశిస్తూ.. అగౌరవంగా పల్లి బఠాణీ అని మాట్లాడటం మీద ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్‌కి ఫిర్యాదు చేసిన టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, కాంగ్రెస్ నేతలు..**



జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 26, మే 2024



## అర్ధరాత్రి దాటాక హైకోర్టు విధులు

- 350కి పైగా కేసుల విచారణ
- ముగ్గురు న్యాయమూర్తుల రికార్డ్



హైదరాబాద్: వేసవి సెలవుల సందర్భంగా తెలంగాణ హైకోర్టు గురువారం అర్ధరాత్రి దాటాక కూడా పనిచేసి చరిత్ర సృష్టించింది. సెలవుల కారణంగా ఫైలింగ్‌తో పాటు లంచ్ మోషన్ పిటిషన్‌ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వాటన్నింటిపై విచారించడానికి అర్ధరాత్రి దాటింది. జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి అర్ధరాత్రి సుమారు ఒంటిగంట వరకు బెంచ్‌పై కేసులు విచారిస్తూనే ఉన్నారు. అంతకుముందు జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. డివిజన్ బెంచ్, సింగిల్‌గా జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి సుమారు 200కు పైగా కేసుల విచారణ చేపట్టారు. జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి బెంచ్‌లోనే అర్ధరాత్రి ఒంటిగంట దాకా కేసుల విచారణ జరిగింది. జస్టిస్ లక్ష్మీనారాయణ, జస్టిస్ అనిల్‌కుమార్‌లు రాత్రి 11 గంటల దాకా కోర్టులోనే విధులు నిర్వహించారు. ముగ్గురు న్యాయమూర్తులు 350కి పైగా కేసుల విచారణ చేపట్టగా అందులో 60 నుంచి 70 దాకా పరిష్కారమయ్యాయి. గురువారం విచారించిన కేసుల్లో జారీచేసిన ఉత్తర్వులన్నింటిపై న్యాయమూర్తులు శుక్రవారం సంతకాలు చేశారు.


# ఆల్మట్టి-బుక్కపట్నం లింక్ ఎంతవరకు వచ్చింది?

రాయలసీమ ప్రాంతాల్లో కురిసే వర్షం మీద వ్యవసాయం, జీవన అవసరాల మనుగడ సాధించలేదు. కృష్ణ జలాలు వస్తే రాయలసీమ మనుగడ రాయలసీమ ఎగువ కృష్ణకు దిగువలో ఉంటుంది. లోయర్ కృష్ణకు ఎగువలో ఉంటుంది. తప్పనిసరిగా ఎగువ కృష్ణ నుండి ఎగువ పెన్నా నదికి నీరు తరలించాలి. శ్రీశైలం జలాశయం నుంచి అనంతపురం చిత్తూరు నీరు తరలించాలంటే లిఫ్ట్ చేయాలి. భారీ ఖర్చుతో కూడుకున్న పని, గ్రావిటీ ద్వారా తీసుకోవడానికి అవకాశం ఉంది.

ఎగువ కృష్ణ నుండి పెన్నా నది వ్యవస్థ కు అనుసంధానం చేస్తే తప్పనిసరిగా రాయలసీమ నీటి సమస్య నుండి బయట పడగలదు. ఇందుకు కర్ణాటక మహారాష్ట్ర అంగీకరించాలి. లేకపోతే మన వాటా నీళ్లు ఈ కాలువకు కేటాయించవచ్చు. కనీసం వరద నీళ్లు తరలించవచ్చు. 1993 లో నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఏజెన్సీ సర్వే చేసి ఆల్మట్టి బుక్కపట్నం లింక్ కెనాల్ అనుసంధానం చేయాలని చెప్పింది. ఈ కెనాల్ ద్వారా వరద జలాలు పెన్నాకు తరలించవచ్చు మధ్యలో తుంగభద్రకు, వేదవతి కూడా నీళ్లు అందిస్తుంది.

లింక్ పొడవు 587. 75, 386. కి మీ వద్ద పెన్నానది మీద కాల్వపల్లి దగ్గర రిజర్వాయర్ కడతారు. అదే విధంగా 536. కి మీ వద్ద బుక్కపట్నం వద్ద చిత్రావతి మీద రిజర్వాయర్ కడతారు. కాలువకు నీళ్లు గ్రావిటీ ద్వారా వస్తుంది. కేంద్ర ప్రభుత్వం దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమకు ఈ కాలువ ద్వారా నీళ్లు అందించి రాయలసీమను ఆదుకోవాలి. కృష్ణా (ఆల్మట్టి) - ఆల్మట్టి జలాశయం యొక్క కుడి పార్శ్వం నుండి పెన్నార్ లింక్ కెనాల్ ఆఫ్-టేక్ చేయబడింది. ఆల్మట్టి ఆనకట్ట కర్ణాటక ప్రభుత్వంచే నిర్మించబడిన కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లాలో కృష్ణా నదిపై కొనసాగుతున్న ఎగువ కృష్ణా ప్రాజెక్టులో ఒక భాగం.

ప్రస్తుతం ఉన్న ట్యాంక్ చిత్రావతి నదిపై బుక్కపట్నం కూడా లింక్ కెనాల్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఉంది మరియు ఫీడర్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో పెన్నార్ మీదుగా కాల్వపల్లి వద్ద ఒక ఆనకట్ట ప్రతిపాదించ




బడింది, ఇది బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా కూడా పనిచేస్తుంది. లింక్ ప్రాజెక్ట్ కోసం. అయితే, ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క మొత్తం వీక్షణను కలిగి ఉండటానికి, ప్రాజెక్ట్ యొక్క వివిధ భాగాలు సంబంధిత అధ్యాయాలలో ఈ నివేదికలో క్లుప్తంగా చర్చించబడ్డాయి.

ఈ అధ్యాయం ఇప్పటికే ఉన్న ఆల్మట్టి రిజర్వాయర్, బుక్కపట్నం ట్యాంక్ మరియు సంక్షిప్త వివరాలతో వ్యవహరిస్తుంది.

ప్రతిపాదిత కాల్వపల్లి రిజర్వాయర్. లింక్ ద్వారా ప్రతిపాదించబడిన వార్షిక నీటిపారుదల 258334 హెక్టార్లు, ఇందులో మధ్య కృష్ణా సబ్ బేసిన్‌లో 16334 హెక్టార్లు, తుంగభద్ర సబ్‌బేసిన్‌లో 46224 హెక్టార్లు, వేదవతి సబ్ బేసిన్‌లో 83741 హెక్టార్లు అప్పర్ పెన్నార్ సబ్ బేసిన్‌లో 112035 హెక్టార్లు ఉన్నాయి.

మధ్య కృష్ణా, తుంగభద్ర మరియు వేదవతి సబ్ బేసిన్‌లలో వార్షిక వినియోగం వరుసగా 85 మిమీ 3, 253 మిమీ 3 మరియు 505 మిమీ 3 కాగా, ఎగువ పెన్నార్ సబ్ బేసిన్‌లో సూచించిన పంట విధానం ప్రకారం 871 మిమీ 3 ఉంటుంది. నీటిపారుదల కాకుండా, కమాండ్ ఏరియా భవిష్యత్తులో గృహ పారిశ్రామిక నీటి అవసరాల కోసం కూడా ఇది ప్రతిపాదించబడింది. 2050 కి అంచనా వేయబడిన అదనపు దేశీయ పారిశ్రామిక అవసరాల వరుసగా 22 Mm3 మరియు 34 Mm3గా అంచనా వేయబడ్డాయి.

లింక్ కెనాల్‌లో ప్రసార నష్టం 210 Mm3గా అంచనా వేయబడింది. కెనాల్ ఆఫ్ టేక్ వద్ద 13.5 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం మరియు దాదాపు 42.5 MU వార్షిక విద్యుత్ ఉత్పత్తి పవర్ హౌస్ ప్రతిపాదించబడింది. ఈ కాలువ ఆగస్టు నెలలో అత్యధిక డిమాండ్‌లను తీసుకువెళ్లడానికి రూపొందించబడింది. ఈ కాలువ ట్రాపెజోయిడల్ విభాగంతో సిమెంట్ కాంక్రీటుతో కప్పబడిన కాలువగా రూపొందించబడింది. ఆఫ్ టేక్ వద్ద ఉన్న కాలువ పరిమాణం 32.00 x 5.25 మీ. 20000లో 1 బెడ్ స్లోప్‌తో ఉంటుంది.

మొత్తం పొడవు 587.175 కి.మీ.లో మొత్తం 35.660 కి.మీ పొడవు ఐదు సొరంగాలు గట్లను దాటడానికి ప్రతిపాదించబడ్డాయి. భారీ కటింగ్. సొరంగం యొక్క గరిష్ట వ్యాసం 13.60 మీ, 10000లో 1 పడక వాలుతో ఉంటుంది.

లింక్ ప్రాజెక్ట్ యొక్క మొత్తం వ్యయం మూడు యూనిట్ల క్రింద అంచనా వేయబడింది, అవి, హెడ్ వర్క్స్, కాలువ వ్యవస్థ పవర్ హౌస్.

యూనిట్-1, హెడ్-వర్క్స్ ఖర్చు రూ.52.43 కోట్లు. యూనిట్-II, కెనాల్ సిస్టమ్ యొక్క వ్యయం రూ.6519.51 కోట్లు. యూనిట్-III, పవర్ హౌస్ పనుల వ్యయం రూ.27.86 కోట్లు. ఈ విధంగా, 2003-04 ధర స్థాయి ప్రకారం లింక్ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.6599.80 కోట్లుగా అంచనా వేయబడింది. నీటి మళ్లింపు పనులకు ఒక్కో మి.మీ.కు ఖర్చు రూ.3.33 కోట్లు. లింక్ నిర్మాణం యొక్క షెడ్యూల్ 10 సంవత్సరాల కాలానికి ప్రణాళిక చేయబడింది.

ఈ లింక్ ప్రాజెక్ట్ కర్ణాటకలోని రాయచూర్ మరియు బళ్లారి జిల్లాలకు ప్రయోజనం చేకూరుస్తుంది, సాగునీటి కోసం హామీ ఇవ్వబడిన నీటిని అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలకు ఉపశమనం ఇస్తుంది. ప్రాజెక్ట్ యొక్క వార్షిక వ్యయం మరియు ప్రాజెక్ట్ నుండి వచ్చే వార్షిక ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని మొత్తం ప్రాజెక్ట్ యొక్క ప్రయోజన-వ్యయ నిష్పత్తి 1.20గా గుర్తించబడింది.

పంపిణీ మరియు ఉపాధి ప్రభావాలు లేకుండా ప్రాజెక్ట్ యొక్క అంతర్గత రాబడి రేటు వరుసగా 14.26% మరియు 9.51% వరకు పని చేస్తుంది. ఇప్పటిదాకా బడ్జెట్ కేటాయింపులు జరిగాయా? ప్రాజెక్టు రూపకల్పన ఏ స్థాయిలో ఉంది? జాప్యానికి కారణం ఏమిటి? కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపించిందా? రాష్ట్రాల మధ్య సమన్వయం? ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.

- డా. ముచ్చుకోట. సురేష్ బాబు

# గాంధారి పాత్ర పోషిస్తున్న ఎన్నికల కమిషన్

భారత ఎన్నికల సంఘం, సంక్షిప్తంగా ఇసిఐ అని పిలుస్తారు, ఇది భారతదేశంలో స్వేచ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికలను నిర్వహించడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియను పెంపొందించే బాధ్యతను కలిగి ఉన్న స్వయం-పాలక రాజ్యాంగ నిర్దేశిత అథారిటీ. 1950 లో స్థాపించబడింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1956 నుండి అధికార వనరులు పొందింది. ఆవిర్భవించిన నాటి నుంచి లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలను నిర్వహిస్తోంది.

సామాజికంగా, అధికారం అంటే ఇతరుల ప్రవర్తనను ప్రభావితం చేసే సంస్థ. ఈ కోణంలో, అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్యానికి కీలకమైన తన పనిని రాజీ లేకుండా చేయడానికి ఈసిఐకి అపారమైన అధికారాలను కేటాయించడం అవసరం. ఓటర్ల జాబితా తయారీ, దేశంలోని అన్ని ప్రధాన ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ, దిశానిర్దేశం, నియంత్రణ బాధ్య తలను ఈసీఐకి అప్పగించారు. అందువలన భారత రాజ్యాంగం తన ప్రధాన లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అధికారాలను ఇచ్చింది.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆకస్మిక పరిస్థితులు తలెత్తినప్పుడు తన ఇష్టానుసారం తగిన విధంగా వ్యవహరించే అధికారం ఈసీఐకి ఉంటుంది. ఈ అధికారాన్ని ఈసీఐకి ఇచ్చే ఆర్టికల్ 324 ప్లీనరీ నిబంధన, ఇది గతంలో తెలియని పరిస్థితిని ఎదుర్కోవడానికి అవసరమైన నిబంధనలను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతమున్న పార్లమెంటరీ చట్టాలను ఉల్లంఘించనంత వరకు ఈ అధికారం అందుబాటులో ఉంటుంది.

సి.జోస్ వి.శివన్ పిళ్ళై విషయంలో, భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ లోని యూనియన్ లిస్ట్ లోని ఎంట్రీ 72 స్టేట్ లిస్ట్ లోని ఎంట్రీ 37 కింద చట్టసభలకు ఇచ్చిన అధికారాలతో పాటు ఆర్టికల్ 324ను ప్రసాదించే అధికారాన్ని కలిపి చదవాలని భారత సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఎన్నికలను క్రమబద్ధీకరించే ముసుగులో ఉన్న కమిషన్ పూర్తిగా చట్టబద్ధతను చేపట్టజాలదని కూడా చెప్పారు. రాజకీయ పార్టీల మధ్య విలీన వివాదాలను పరిష్కరించే హక్కు ఈసీఐకి ఉంది. ఇటువంటి కేసుల్లో కమిషన్ ఒక ట్రిబ్యునల్ మరియు దాని ఉత్తర్వులపై అప్పీల్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 136 ప్రకారం సుప్రీంకోర్టులో ఉంటుంది.

రిజిస్టర్డ్ రాజకీయ పార్టీ జాతీయ పార్టీ లేదా ప్రాంతీయ పార్టీ హోదాలో ఉందో లేదో నిర్ణయించే అధికారం ఈసీఐకి ఉంది. ఎన్నికల ఖర్చులపై పరిమితి విధించే అధికారం ఈసీఐకి ఉంది. ఈ పరిమితిని ఎప్పటికప్పుడు సవరిస్తారు. సంపన్న అభ్యర్థులు పొందే అనవసర ప్రయోజనాన్ని అరికట్టడం ద్వారా నిష్పాక్షిక ఎన్నికలను సాధించాలనే ఉద్దేశంతో ఈ అధికారాన్ని ఇచ్చారు.

ఎన్నికల సమయంలో చేసిన ఖర్చులకు సంబంధించిన అభ్యర్థుల నుంచి సమాచారం కోరే అధికారం ఈసీఐకి ఉంది. ఈ అధికారాన్ని ఉపయోగించడానికి కమిషన్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ నుండి వ్యయ పరిశీలకులు గా నియమించబడిన అధికారుల ను నియమిస్తుంది, వారు ఎన్నికల ఖర్చు యొక్క వ్యక్తిగత ఖాతా ను తనిఖీ చేస్తారు.

ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థికి సంబంధించిన అన్ని వివరాలు ప్రచురించే అధికారం కూడా ఈసీఐకి ఉంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించాల్సిన అభ్యర్థి పూర్తి వివరాలు తెలుసుకునే ప్రాథమిక హక్కు ఓటరుకు ఉంది, అటువంటి సమాచారాన్ని పొందే హక్కు ప్రజాస్వామ్య భావన నుండి విశ్వవ్యాప్తంగా గుర్తించబడిన సహజ హక్కు అని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఎ) లో అంతర్భాగమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒపీనియన్ పోల్స్ వంటి ఓటింగ్ ధోరణుల ప్రచురణను నిరోధించే అధికారం ఈసీఐకి ఉంది.

ఎన్నికల సంఘం బదిలీ చేసే అధికారం కలిగి ఉంది మరియు ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ ఉద్యోగులు లేదా




అధికారులను రిలీవ్ చేసే అధికారం ఉంది, అటువంటి చర్యలను వదిలేయకపోతే స్వేచ్ఛాయుత మరియు నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ కు ఆటంకం ఏర్పడుతుంది. అనురాగ్ గుప్తా వర్సెస్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కేసులో జార?ండ్ హైకోర్టు తనను విధుల నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై పిటిషనర్ దాఖలు చేసిన సవాలును తోసిపుచ్చింది.

కొన్ని సందర్భాల్లో ఎన్నికల తేదీని వాయిదా వేసే అధికారం ఈసీఐకి ఉంటుంది. దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించడం ద్వారా రాజకీయాలను నేర రహితం చేసే అధికారం ఈసీఐకి ఉంది, తద్వారా నేర నేపథ్యం ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించవచ్చు. 1956 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 7(బి), 8 నుంచి 10-ఎ సెక్షన్లతో పాటు భారత రాజ్యాంగంలోని 102, 191 అధికరణల్లో ఈ అంశాన్ని పొందుపరిచారు. ఎన్నికల షెడ్యూల్ను నిర్ణయించే అధికారం ఈసీఐకి ఉంది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఓటర్ల జాబితా నిర్వహణ హక్కును ఈసీఐకి స్పష్టంగా కల్పించింది. ఈసీఐ రాజకీయ పార్టీలకు మాత్రమే గుర్తులు కేటాయిస్తుంది. కొన్ని చిహ్నాలు రిజర్వ్ చేయబడినవిగా గుర్తించబడతాయి, మరికొన్ని ఉచితమైనవిగా గుర్తించబడతాయి. రిజర్వ్ గుర్తులను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థులకు మాత్రమే కేటాయిస్తారు, ఇతర అభ్యర్థులకు ఉచిత గుర్తులు అందుబాటులో ఉంటాయి. చిహ్నానికి సంబంధించిన వివాదానికి సంబంధించి ఈసీఐ న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

రీపోలింగ్‌కు ఆదేశించే హక్కు ఈసీఐకి ఉంది. ఆర్టికల్ 324 ప్రకారం రిటర్నులు దాఖలు చేసిన చివరి తేదీ నుంచి 10 రోజుల్లోగా పోలింగ్ లేదా ఓట్ల లెక్కింపు సమయంలో శాంతిభద్రతలు విచ్ఛిన్నం కావడం వల్ల ఎన్నికలను తిప్పికొట్టే అధికారం ఈసీఐకి ఉంది. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ సిట్టింగ్ సభ్యుడు ఎన్నికల సమయంలో అవకతవకలకు పాల్పడినట్లు సుప్రీంకోర్టు లేదా హైకోర్టు నిర్ధారించిన తరువాత, అటువంటి వ్యక్తిని అనర్హులుగా ప్రకటించాలా వద్దా అనే దానిపై అభిప్రాయం తెలిపే హక్కు ఈసిఐకి ఉంటుంది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103, 192 ప్రకారం పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు సిట్టింగ్ సభ్యుల అనర్హత కు సంబంధించిన విషయాలు రాష్ట్రపతి, గవర్నర్ కు అభిప్రాయం తెలిపే హక్కు ఈసీఐకి ఉంది. అప్పటి చట్టప్రకారం చట్టసభల్లో ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసే లేదా తగ్గించే అధికారం ఈసీఐకి ఉంది. ఎన్నికల కమిషన్ కు చాలా అధికారాలు, హక్కులు ఉన్నా పనితీరులో చాలా పేలవంగా ఉంటున్నది.

తప్పుడు అఫిడవిట్ల విషయంలో, అభ్యర్థులు డబ్బు ఖర్చు చేసేటప్పుడు సరైన రిజిస్టర్ మైంటైన్ చేయకపోవడం, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు ఉత్సవ విగ్రహాలుగా ఉండడం. నామినేషన్ రోజున ర్యాలీ వందల సంఖ్యలో వాహనాలు రావడం, కొన్నిచోట్ల ఏనుగులు, ఒంటెలు వినియోగించడం, కరపత్రాలు, హోర్డింగ్‌లపై ప్రచురణ కర్త పేరు లేకపోవడం, ప్రధాన కూడళ్లలో ఇబ్బందికరంగా ఫ్లెక్సీలు ఉండడం, బహిరంగ ప్రదే శాలలో మద్యం వినియోగం ఏరులై పారుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

ఒక్క వాహనానికి పెర్మిషన్ తీసుకుని పదుల వాహనాలలో డీజే సౌండ్స్, విపరీతమైన ధ్వని కాలుష్యం ఉన్నా పట్టించుకోరు. డబ్బు మద్యం వస్తువులు బహుమతులు నిర్వాసిత ప్రాంతాలలో మద్యం భోజనాలు అరికట్టలేక పోతున్నారు. రెసిడెన్షియల్ ఏరియాల్లో బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నారు. సమయం సందర్భం లేకుండా ఖర్చు చేస్తున్న అభ్యర్థులను నిలువరించే ప్రయత్నం చేయడం లేదు. పట్టణ ప్రాంతాలల్లో ఓటింగ్ శాతం పెంచడానికి డిమాండ్ లేని స్టార్ కాంపెయినర్ పేరుతో లక్షలు లక్షలు వెచ్చిస్తున్నారు. కానీ ప్రతిసారి ఓటింగ్ పెంచడంలో విఫలమయ్యారు.

స్వీప్ కార్యక్రమం వృధా ప్రయాసగా మారింది. గత ఎన్నికల్లో బూత్ లెవెల్ ఆఫిసర్లు పోలింగ్ స్లిప్లు ఇవ్వకుండా కమ్యూనిటీ హాల్‌లో, దేవాలయాల్లో ప్రత్యక్షమయ్యాయి. బూత్ లెవెల్ ఆఫిసర్ల సమాచారం వెబ్సైట్‌లో పొందుపరచలేదు. కొన్ని చోట్ల పొందుపరచిన అవి 1234567890, 111111111 అని ఉండడం జరిగింది. ఎన్నికల సమయంలో ఎవరైనా సమాచారం ఇచ్చినప్పుడు దానికి ధీటుగా టాస్క్ ఫోర్స్ చర్యలు లేకుండా ఉంటున్నాయి. ఓటరు చైతన్యం కొరకు ఏర్పాటు చేయవలసిన సమావేశాలు నిర్వహించరు.

ఎవరైనా స్వచ్ఛంధ సంస్థలు ఏర్పాటు చేస్తే వాటికి చుట్టపు చూపుగా వెళ్లడం తప్ప, విద్యార్థులను ప్రోత్సహించి ప్రజాస్వామ్యం పై పనికొచ్చే పోటీలు నిర్వహించరు. పాటలు బహుళ ప్రాచుర్యం చేయమని ఎంతో శ్రమకోర్చి ఇస్తే ఇంతవరకు జిల్లా ఎలక్టోరల్ ఆఫిసర్లకు పంపలేదు. చిత్తశుద్ధి లేని అధికారులను ఏమనాలి?

- డా. యం. సురేష్ బాబు

(అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక)



## స్టేషన్లలో సీసీ కెమెరాలు పనిచేయకుండా కుట్ర

- ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకోవాలి
- వైసీపీ గెలుపుపై ఆ పార్టీ నేతలకే నమ్మకం లేదు
- చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మహానాడు: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి వంటి ఏ1, ఏ2లు ఎంతగా హడావిడి చేస్తున్నా రాష్ట్రంలో వైసీపీ మళ్లీ గెలుస్తుందన్న నమ్మకం వాళ్ల సొంత పార్టీ నాయకులకే లేదని చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవాచేశారు. పోలింగ్ అయిన తర్వాతి రోజు నుంచి పలువురు వైసీపీ అభ్యర్థు లే ఆచూకీ లేకుండా పోవడం అందుకు నిదర్శనమన్నారు. సర్వేలు అన్నీ కూటమికే అనుకూలంగా ఉన్నాయని, చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఓటమి నైరాశ్యంలో కౌంటింగ్ రోజు వైసీపీ మళ్లీ హింసకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ కుట్రలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా స్టేషన్లలో సీసీ నిఘా కెమెరాలు పనిచేయకుండా చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రణాళిక ప్రకారం బిల్లులు చెల్లించ కుండా వందల స్టేషన్లలో సీసీ కెమెరాలు కట్ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణమే ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని, కౌంటింగ్, అనంతర పరిణామాలు ముగిసే వరకు ఎక్కడా సీసీ కెమెరాలు ఆగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## చార్‌ధామ్ యాత్రలో 52 మంది మృతి

ఛత్తీస్‌గఢ్: ఈ నెల 15 నుంచి ప్రారంభమైన చార్‌ధామ్ యాత్రలో ఇప్పటి వరకు 50 మందికి పైగా భక్తులు మృతిచెందారు. గుండెపోటు కారణంగా అధిక మరణాలు సంభవించాయని, మృతుల్లో 60 ఏళ్లు పైబడిన వారే ఎక్కువని గర్వాల్ కమిషనర్ వినయ్‌శంకర్ తెలిపారు. ముగ్గురు గంగోత్రిలో, 12 మంది యమునోత్రిలో, నలుగురు బద్రీనాథ్, 23 మంది కేదార్‌నాథ్‌లో మరణించారని వివరించారు. 50 ఏళ్లు దాటిన యాత్రికులకు వైద్య పరీక్షలు తప్పనిసరి చేసినట్లు వివరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 26, మే 2024

# దొంగల ముఠా నాయకుడు రేవంత్

- కాంగ్రెస్ అభ్యర్థులుగా వారికే టికెట్లు
- 420 హామీలతో ఓటర్లను మభ్యపెట్టారు
- ఓటుతో ఆయనకు పట్టభద్రులు బుద్ధిచెప్పాలి
- తీన్మార్ మల్లన్న ఒక బ్లాక్‌మెయిలర్
- విద్యావంతుడు రాకేష్‌రెడ్డిని చట్టసభలకు పంపండి
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



హైదరాబాద్, మహానాడు:
మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. 420 హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను మభ్య పెట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేసీఆర్‌ను తిట్టి పబ్బం గడుపుకో వాలని చూస్తున్నారే తప్ప ఈ ఐదు నెలల్లో రేవంత్ చేసిందేమి లేదు. ఓటుకు నోటు దొంగ రేవంత్ ..దొంగల ముఠా నాయ కుడని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థు లుగా దొంగలనే ఖరారు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పట్టభద్రులు ఈ విష యాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సీఎంగా బాధ్యతలు చేపట్టగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి... కేసీఆర్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలను ఇవ్వడం తప్ప రేవంత్ చేసిందేమి లేదన్నారు. కేసీఆర్ హయాంలో లక్షా 48 వేల ఉద్యోగాలు ఇచ్చాం..మరో 50 వేల ఉద్యోగాల భర్తీ వివిధ దశల్లో ఉంది..2004-14 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది 20 వేల ఉద్యోగాలు మాత్రమేనని తెలిపారు.

### తీన్మార్ మల్లన్న బ్లాక్‌మెయిలర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు వాస్తవాలు గ్రహించి ఓటు వేయా లని సూచించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని, ఎమ్మెల్సీ ఉపఎన్నికలో రేవంత్ దొంగ మాటలకు ఓట్లతో పట్టభద్రులు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. తమ అభ్యర్థి రాకేష్ రెడ్డి బిట్స్ పిలానీలో చదువుకున్న విద్యావంతుడు.. తీన్మార్ మల్లన్న ఎక్కడ చదువుకున్నాడో తెలియదు..ఆయనకు బ్లాక్ మెయిలింగ్ తప్ప ఏదీ రాదు..శాసన మండలికి మల్లన్న పోతే ఆయన బ్లాక్ మెయిలింగ్‌ను ఆమోదించినట్టు అవుతుందని తెలిపారు. ప్రశ్నించే వారిని ఇష్ట మొచ్చినట్టు తిట్టడమే తీన్మార్ మల్లన్న పని. విద్యావంతుడు రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సోనియాను రేవంత్ బలి దేవత అన్నారు. మరి బలి దేవతను తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఎందుకు పిలుస్తున్నారో చెప్పాలని హితవుపలికారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకు డు ధర్మేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్, సంగెం ఉపేందర్, బాలెం అవినాష్ పాల్గొన్నారు.

# గుడివాడలో మాయలేడి...కోటిన్నరకు టోకరా

- రుణాలు ఇప్పిస్తానంటూ మాయమాటలతో మోసం
- పోలీసుస్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

గుడివాడ, మహానాడు:
కృష్ణా జిల్లా గుడివాడలో అమాయకులకు మాయమాటలు చెప్పి కోటిన్నర కాజేసిన మాయలేడి పరారైన ఘటన వెలుగు చూసింది. మాయ లేడి లీలావతిపై చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలంటూ బాధితులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రైవేటు బ్యాంకులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల్లో రుణాలు ఇప్పి స్తానంటూ లీలావతి అనేక మందిని నమ్మించింది. లక్ష్మీ నగర్ కాలనీ, బాపూజీ నగర్, చౌదరిపేట, ఆర్టీసీ కాలనీ, టీడ్కో కాలనీ, జగనన్న కాలనీల్లోని మహిళలతో 60 గ్రూపులు ఏర్పాటు చేసింది. గ్రూపుల్లోని సభ్యులకు మంజూరైన రుణాల్లో మాయమాటలు చెప్పి కోటిన్నర తీసుకుంది. అంతేకాకుండా పలువురి దగ్గర బంగారు ఆభరణాలు తీసుకుని తాకట్టు పెట్టింది. రుణాలు చెల్లించకపోవడంతో బ్యాంకుల ప్రతినిధులు తమ ఇళ్లకు వచ్చి గొడవ చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీలావతి హైదరాబాదులోని మియాపూర్‌లో ఉందని తెలుసు కుని అక్కడికి వెళ్లి ప్రశ్నించినా ప్రయోజనం లేకపోయిందని వెల్లడించారు.





# కార్యకర్తలు కూడా కేసీఆర్ కుటుంబసభ్యులే

- ఏ కష్టమొచ్చినా సంప్రదించవచ్చు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ

హైదరాబాద్, మహానాడు:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు శనివారం తెలంగాణ భవన్‌లో ప్రమాదాల్లో మృతిచెందిన 200 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్యకర్తలు కూడా కేసీఆర్ కుటుంబంలో సభ్యులేనని, ఆయన మదిలో నుంచి పుట్టిన ఆలోచనే ఈ కార్యక్ర మమని తెలిపారు. బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకునే ప్రతిఒక్కరికీ ప్రమాద బీమా కల్పిస్తున్నా మని చెప్పారు.

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు అందిస్తున్నామని, ఇప్పటివరకు రూ.118 కోట్లకు పైగా వెచించినట్లు తెలిపారు. 5522 మందికి రూ.110 కోట్ల మేర లబ్ధి జరిగిందని, అధికారంలో లేనంత మాత్రాన ఇది ఆగిపోదని వివరించారు. బీఆర్ఎస్ కార్యకర్తల సంక్షేమం కోసం కట్టుబడి ఉండే పార్టీ అని, ఏ కష్టం వచ్చినా సంప్రదించాలని కోరారు.

# రాపూరులో ఎర్రచందనం దుంగల పట్టివేత

- టాస్క్‌ఫోర్స్ దాడిలో నలుగురు స్మగ్లర్ల అరెస్టు
- రెండు వాహనాలు, సెల్‌ఫోన్ల స్వాధీనం



రాపూరు, మహానాడు:
నెల్లూరు జిల్లా పెంచలకోన సమీపంలోని రాపూరు దగ్గర 16 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక టెంపో ట్రావెలర్, మరో కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలో ఆర్ఐ (రిజర్వు) కె.సురేష్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు కె.ఎస్.లింగాధర్, కె.సురేష్‌బాబు బృందాలుగా శుక్రవారం సాయంత్రం తిరుపతి నుంచి రాపూరు వరకు లోడిరగ్, డంపింగ్ పాయింట్లను తనిఖీ చేస్తూ వెళ్లారు. రాపూరు నుంచి ఎగువపల్లి అటవీ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున రెండు వాహనాలు అనుమానాస్పదంగా కనిపించడంతో అక్కడకు చేరుకున్నారు. వాహనాల్లో ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తుండంతో వారిని చుట్టుముట్టారు. వారిలో కొందరు పారిపోగా నలుగు రు పట్టుబడ్డారు. వారిని తమిళనాడు తిరువన్నామల్కెకు చెందిన అన్బళగన్ (41), చిత్తూరు టౌన్‌కు చెందిన అసిఫ్ బాషా (21), ముత్తు (33), సెల్వం (30)లుగా గుర్తించారు. వీరి నుంచి 16 ఎర్రచందనం దుంగలు, ఒక టెంపో ట్రావెలర్, కారు, మూడు ఫాస్టాగ్‌లు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఎస్ఐ రఫీ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రచందనం దుంగల విలువ రూ.40 లక్షలు ఉంటుందని అంచనా వేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆపరేషన్‌లో పాల్గొ న్న సిబ్బందికి రివార్డులు కోసం సిఫారసు చేసినట్లు చెప్పారు.

# సిగ్గులేని బొత్స...జగన్ కొత్త ట్రెండ్ తెచ్చాడా?

- ఆయన పాలనతో మోదీ పాలనను పోల్చడం దివాలాకోరుతనం
- దళితులను చంపి బాబాయ్‌ను లేపేసి ట్రెండ్ సృష్టించారు
- సమస్త వనరులను లూటీ చేసి ట్రెండ్ సృష్టించారు
- అధికారులను తొత్తులుగా మార్చుకుని ట్రెండ్ సృష్టించారు
- సిండికేట్లతో కోట్లకు పడగెత్తి నువ్వుకూడా ట్రెండ్ సృష్టించావ్
- బొత్స వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ ఫైర్



విజయవాడ, మహానాడు:
పదేళ్ల పాలన చూసి ఓటు వేయమని మోదీ అడగలేదు...జగన్ తన పాలన చూసి ఓటు వేయమన్నాడని వైకాపా నాయకుడు బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ స్పందించారు. 370 ఆర్టికల్ రద్దు నుంచి రామ జన్మభూమి వరకూ మోదీ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందలేదా...తెలుగు రాని బొత్స అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కరోనాకు ఫ్రీ వ్యాక్సిన్ నుంచి రెండేళ్లుగా ఇస్తున్న రేషన్ వరకు మోదీ సంక్షేమ పాలనకు నిదర్శనం కాదా? ప్రపంచం నివ్వెర పోయేలా అంత రిక్ష పరిశోధన కోసం వందలాది రాకెట్లు పంపించడం మోదీ ముందుచూపు కాదా? సిగ్గులేని బొత్స..జగన్ పాలనను మోదీ పాలనను పోల్చడం ఆయన దివాలాకోరు తనానికి నిదర్శనమని మండిపడ్డారు.

### నిజమే జగన్ ట్రెండ్ సృష్టించాడు

దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా దళితుల పథకాలు మూసివేసింది లేదు ఆ విషయంలో జగన్ ట్రెండ్ సృష్టించాడు. దళితుడ్నైన సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసిన అనంతబాబును పక్కన పెట్టుకోవడం ద్వారా కొత్త ట్రెండ్ సృష్టించాడు. సొంత చిన్నాన్నని లేపేసిన సంఘటనలో నరహంతకుడు అవినాష్ రెడ్డిని పక్కన పెట్టుకుని జగన్ కొత్త కుటుంబ విలువలకు పునాది వేశాడు. సొంత చెల్లి, చిన్నాన్న కూతురు రోడ్డు మీదకు వచ్చి దుమ్మెత్తి పోస్తుంటే సమాధానమివ్వడం చేతగాక దేవుడే చూసుకుంటాడని ఫలయానం చిత్తగించడంలో ట్రెండ్ సృష్టించా డు. కోడి కత్తి కేసులో ఒక దళితుడిని ఐదేళ్లు జైల్లో పెట్టించాడు.

### ఇళ్ల స్థలాల పేరుతో స్కామ్ చేసి ట్రెండ్ సృష్టించారు

నలకరాయ కేసులో ఒక బీసీని జైల్లో పెట్టించి నా ఎస్సీ, నా బీసీ అని దొంగ జపం చేయ డంలో ట్రెండ్ సృష్టించాడు. ఆరు అంకణాల స్థలం ఇచ్చే స్కీములో స్కామ్ సృష్టిం చి ఎమ్మెల్యేల జేబు నింపే పథకాన్ని వ్యూహరచన చేయడంలో ట్రెండ్ సృష్టించాడు. రూ.10 లక్షలు ఖరీదు చేసే భూమిని రూ.30 లక్షలకు సంతకం పెట్టమని అప్పటి నెల్లూరు జిల్లా కలెక్టర్ శేషగిరిని అప్పటిమంత్రి అనిల్‌కుమార్ యాదవ్, కావలి ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి బండ బూతులు తిడితే వారిని మందలించ కుండా కలెక్టరును బదిలీ చేసి కొత్త ట్రెండ్ సృష్టించాడు. అయినా సదరు కలెక్టర్ శేషగిరి నీ సామాజికవర్గమైనా ఇది కరెక్ట్ కాదని జగన్ కు సూచించకుండా నువ్వు కూడా ట్రెండ్ సృష్టించావు. ఐఏఎస్‌లను... అయ్యా ఎస్‌లను చేసి సివిల్ సర్వెంట్లను తన సర్వెంట్లుగా మార్చుకోవడంలో ట్రెండ్ సృష్టించాడు. అయినా అవినీతిలో కూరుకుపోయిన నీకు కులాభిమానం ఎందు కుంటుందిలే. అక్రమ మద్యం సారా సిండికేట్లలో కోట్లకు పడగలెత్తిన నీకు జగన్ ఉత్తమోత్తముడుగా కనిపించడంలో ఆశ్చర్యం లేదు.

### సమస్త వనరులు లూటీ చేసి ట్రెండ్ సృష్టించాడు

బడుగుల ప్రాణాలు తీసే కల్తీ మద్యం ఆదాయాన్ని చూపించి బ్యాంకులో లోన్ తీసుకోవడం ద్వారా నిజమే జగన్ ట్రెండ్ సృష్టించాడు. మోదీ దయతో వేల కోట్ల నిధులు తీసుకుని రాష్ట్రాన్ని నడిపి ఇప్పుడు ఆయన్ని కామెంట్ చేయడంలో బొత్సా నువ్వు కూడా ట్రెండ్ సృష్టించావు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఒక్క కంపెనీ తీసుకురాకుండా పోలవరం పడకేయించి జగన్ ట్రెండ్ సృష్టించాడు.

ఇసుక, మద్యం, మైనింగ్ సమస్త సహజ వనరులు లూటీ చేసి లక్షల కోట్లకు పడకులెత్తడంలో జగన్ ట్రెండ్ సృష్టించాడు. పేదవాడినని చెబుతూ 9 నగరాల్లో ప్యాలెస్‌లు నిర్మించుకుని ట్రెండ్ సృష్టించారని ఎద్దేవా చేశారు.

# మహిళా శక్తిపై రాహుల్ కుసంస్కారం

- ఓటు బ్యాంకుగానే కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోంది
- మహిళలంటే సోనియా, ఇందిర అన్న భావనలోనే ఉన్నారు
- వికసిత్ సంకల్ప్‌తో మోదీ వారి గౌరవం పెంచారు
- బీజేపీ ముఖ్యఅధికార ప్రతినిధి లంకా దినకర్



విజయవాడ, మహానాడు:
మహిళలను అత్యున్నత శిఖరాలకు చేర్చాలన్న అభిమతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీదని, కాంగ్రెస్ పార్టీ అనాదిగా మహిళలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసిందని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. మహిళలు స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా వారి జీవితాలను తీర్చిదిద్దడానికి ఎప్పుడు కూడా ముందుకు రాలేదని పేర్కొన్నారు. దేశంలో మహిళలు అంటే కేవలం సోనియాగాంధీ, ఇందిరాగాంధీ అనే మానసి క స్థితి నుంచి రాహుల్ గాంధీ బయటకు రావాలి. దాదాపు దేశంలో సగానికి పైగా ఉన్న మహిళలు నారీ శక్తిని గుర్తించ డంలో ఆయన విఫలమయ్యారని వ్యాఖ్యానించారు.

### వికసిత్ సంకల్ప్‌తో మహిళలకు భాగస్వామ్యం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వప్నం వికసిత్ సంకల్ప్ భారత్ మహిళలను భాగస్వామ్యం చేయడం తన కర్తవ్యంగా భావించారు. గడిచిన తొమ్మిది సంవత్స రాల్లో స్వచ్ఛభారత్ ద్వారా దాదాపు 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణంతో మహిళల గౌరవాన్ని నిలిపారు. పీఎం ఆవాస్ యోజన ద్వారా 5 కోట్ల పేదల స్వంత గృహ లబ్ధిదారులలో 70 శాతం మహిళ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు.

గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా పేద మహిళల పొదుపు పెరిగింది. పేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్ ద్వారా పొగబారిన పడి అనారోగ్యం పాలు కాకుండా కాపాడగలిగారు. కోటి మంది లాక్ పతి దీదీలను తయారు చేశారు. ట్రిపుల్ తలాక్ రద్దు చేసి ముస్లిం మహిళల ఆదరణ చొరగొన్నారు. 50 కోట్ల జన్‌ధన్ ఖాతాల ద్వారా 39 లక్షల కోట్ల నగదు బదిలీతో 60 శాతం పైగా మహిళలు లబ్ధి పొందారు. దేశంలో గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘన త ప్రధాని నరేంద్ర మోదీది. ఇప్పుడు అదే స్ఫూర్తితో మహిళలను చట్ట సభలలో ప్రాతినిధ్యం కోసం 33.33 శాతం రిజర్వేషన్ తెచ్చారు.

### రాహుల్ చరిత్ర తెలుసుకోవాలి

మరో వంక రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్ గురించి చాలా తెలివి తక్కువగా మాట్లా డుతున్నారు. వారి నాయనమ్మ ఇందిరా గాంధీ ఆర్ఎస్ఎస్‌ను, వీర సావర్కర్‌ను ఏ విధంగా ప్రశంసించిందో చరిత్రను చూసి తెలుసుకోవాలి. ఆర్ఎస్ఎస్ మహి ళలకు భాగస్వామ్యం లేదు అని రాహుల్ గాంధీ అనడం అతని అవివేకానికి అద్దం పడుతుంది. ఆర్ఎస్ఎస్ స్ఫూర్తి నారీ శక్తి. ఆర్ఎస్ఎస్ మహిళను భారత సాంప్రదాయంలో ఆది పరాశక్తిగా గౌరవంతో కూడిన స్వయం ప్రతిపత్తి వారికి కావా లని కోరుకుంటుంది.

మహిళలను కేవలం ఇంటికి, వంటింటికి పరిమితం చేయాలనే కుసంస్కారం కొనసాగుతుంది.

# పల్నాడులో కూటమికే ఎంపీ, ఏడు ఎమ్మెల్యే స్థానాలు

- జూన్ 4న ప్రజాతీర్పుతో వైసీపీ నేతలకు కనువిప్పు
- జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట, మహానాడు:
పార్లమెంట్ స్థానంతో పాటు పల్నాడు జిల్లాలోని ఏడు ఎమ్మెల్యే స్థానాలను తమ పార్టీ గెలుచుకుంటుందని, రాష్ట్రంలో కూటమి అధికారం చేపడుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాల పాటి శ్రీధర్ తెలిపారు. నరసరావుపేట టీడీపీ కార్యా లయంలో శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమికి ప్రజలు ఏకపక్షంగా ఓట్లు వేశారని, దీన్ని ఓర్చుకోలేక వైసీపీ మూకలు అరాచ కాలు సృష్టించారని మండిపడ్డారు. జూన్ 4న ప్రజాతీర్పుతో ఆ పార్టీ నేతలకు కనువిప్పు కలుగుతుందని వ్యాఖ్యానించారు. కూటమి వచ్చాక ఎన్నికల్లో చెలరేగి న రౌడీయిజాన్ని అణిచి వేస్తామన్నారు. కూటమి సారథ్యంలో బీజేపీ సహకారం తో ప్రజా సంక్షేమం, సమాజాభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు.

# రేవ్ పార్టీలో కాకాణి వాహనంపై దృష్టి

- పూర్ణారెడ్డి ఉపయోగించినట్లు గుర్తింపు
- చిత్తూరు మూలాలపైనా పోలీసుల ఆరా

అమరావతి, మహానాడు:
బెంగళూరు రేవ్ పార్టీ కేసులో సర్వేపల్లి వైసీపీ అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వాహనంపై సీసీబీ పోలీసులు దృష్టిసారించారు. పార్టీ సమయంలో ఆ వాహ నాన్ని పూర్ణారెడ్డి అనే వ్యక్తి ఉపయోగించినట్లు గుర్తించారు. పోలీసుల రైడ్స్ సమయంలో అతను ఫామ్ హౌస్ నుంచి పారిపోయాడు. ఈ కేసులో చిత్తూరు మూలాలపైనా ఆరా తీస్తున్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన రణధీర్, అరుణ్ కుమార్ కీలకంగా వ్యవహరించ డంతో వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. ఏ2గా అరుణ్ కుమార్, ఏ4గా రణధీర్‌బాబు పేర్లను ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. రణధీర్‌బాబు డెంటిస్ట్‌గా, అరుణ్‌కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారిగా గుర్తించారు.

డ్రగ్స్ తీసుకున్న వారిలో చిత్తూరు జిల్లా వాసులే ఎక్కువగా ఉన్నారని పోలీసులు చెబుతున్నారు.



7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 26, మే 2024

## పల్నాడులో ముమ్మరంగా పోలీసు తనిఖీలు

- అన్ని స్టేషన్ల పరిధిలో ఫ్లాగ్ మార్చ్
- ముందస్తు చర్యలతో అప్రమత్తం



గుంటూరు, మహానాడు: జిల్లా ఎస్పీ తుషార్ దూండి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలులో ఉండటంతో గస్తీని ముమ్మరం చేశారు. ప్రతి స్టేషన్ పరిధిలో ఉన్న లాడ్జీలు, ఇతర ముఖ్య ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. పెట్రోల్ బంకులను తనిఖీ చేసి విడివిడిగా బాటిళ్లలో అమ్మటం నిషేధమని హెచ్చరిస్తున్నారు. జిల్లాలో బాణసంచా నిల్వ ఉంచే కేంద్రాల్లో అగ్నిమాపక అధికారుల సమన్వయంతో గోడౌన్లను తనిఖీ చేస్తున్నారు. కౌంటింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాల్లో శాంతి యుత వాతావరణం నెలకొల్పేందుకు ముందస్తుగా కేంద్ర బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. అయా నియోజకవర్గాల్లో పర్యటించి గ్రామ శాంతి కమిటీలు ఏర్పాటు చేశారు.

## పిన్నెల్లిపై హత్యాయత్నం కేసు నమోదు



అమరావతి: మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై హత్యాయ త్నం కేసు నమోద్కెంది. ఈనెల 13న పాల్వాయి గేటులోని పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేస్తుండగా అడ్డుకున్నందుకు తనపై పిన్నెల్లి దాడి చేశాడని టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెంటచింతల పోలీసులు 307 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు నమోదు చేశారు.

## ఏపీకి 'రెమాల్' తుఫాన్ హెచ్చరిక



అమరావతి: నైరుతి పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి తీవ్ర అల్పపీడనంగా మారింది. శుక్రవారం నాటికి వాయు గుండంగా మారి ఆ తర్వాత ఈశాన్యంగా పయనించి శనివారం ఉదయానికి తూర్పు మధ్య బంగాళా ఖాతంలో తుఫాన్‌గా మారనుంది. దీనికి 'రెమాల్' అని పేరు పెట్టారు. ఈ తుఫాన్ మరింత బలపడుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో ఏపీలో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## పల్నాడు జిల్లాలో భారీగా పోలీసులు

నరసరావుపేట, మహానాడు: ప్రస్తుతం పల్నాడు జిల్లాలో పోలీసు ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఎన్నికల అనంతరం జరిగిన ఘటనల నేపథ్యంలో పోలీసు శాఖ హై అలర్ట్ ప్రకటించింది. ఇప్పటికే గ్రామ గ్రామాన కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. అనుమా




నిత వ్యక్తులను అదుపులోకి తీసుకుంటున్నారు. పలు గ్రామాల్లో మారణాయు ధాలపై గురిపెట్టారు. ఎట్టి పరిస్థితుల్లో కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు.

## శ్రీధర్‌రెడ్డి హత్యపై సిట్ ఏర్పాటు చేయాలి

- జూపల్లి కారణమని చెప్పినా ఎఫ్ఐఆర్ లేదు
- నిందితులను ఎక్కడ దాచారో చెప్పాలి
- బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మహానాడు: నాగర్‌కర్నూల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ శనివారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. పదిరోజుల ముందే డీజీపీకి నాగర్‌కర్నూల్‌లో పరిస్థితులు వివ రించాం. అయినా బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్‌రెడ్డి హత్య జరిగింది. జూపల్లి మనుషులు తమ కుమారుడి



హత్యకు కారణ మని హతుడి తల్లితండ్రులు చెప్పారు. శ్రీధర్ రెడ్డి గురించి మాట్లాడే మంత్రి జూపల్లి నిందితులను ఎక్కడ దాచారో చెప్పాలని కోరారు. శ్రీధర్‌రెడ్డి హత్యపై సిట్ ఏర్పాటు చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లా డుతూ తక్షణమే జూపల్లిపై కేసు నమోదు చేసి మంత్రివర్గం నుంచి తప్పించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లా డుతూ కాంగ్రెస్ హింసా రాజ కీయాలకు బీఆర్ఎస్ భయపడేది లేదని, చావుకైనా వెనకాడమని తెలిపారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, అభిలాష్ రంగినేని, కొమ్ము నరేందర్ పాల్గొన్నారు.





## దెందులూరులో ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

- కూటమి కార్యకర్తలు స్వచ్ఛందంగా పనిచేశారు
- టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ భరోసా

దెందులూరు, మహానాడు: ఎన్నికల వేళ ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా కృషి చేశారని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా అండగా ఉంటానని దెందులూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ భరోసా ఇచ్చారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆయనను నియోజ కవర్గంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిశారు. తమ గ్రామాల్లో జరిగిన పోలింగ్ సరళిని చింతమనేనికి వివరించారు. ఈ సందర్భంగా చింతమ నేని ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం విశేష కృషి చేసిన ప్రతిఒక్కరి సేవలను గుర్తించుకుంటామని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా సంక్షేమం అందించి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల అధ్యక్షులు నంబూరి నాగరాజు, పెదవే గి మండల అధ్యక్షుడు బొప్పన సుధా, పలువురు సీనియర్ నాయకులు, కొల్లేటి గ్రామాల పెద్దలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి కనుసన్నల్లో అయినవారికి పోస్టుల పందేరానికి కుట్ర

- ఫలితాలు రాకముందే సీఎస్ జవహర్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి కుయుక్తులు
- అడ్డగోలుగా లిస్ట్ తయారు చేసి సొంత జిల్లాల వారికి కట్టబెట్టేందుకు ప్లాన్
- ఎన్నికల కమిషన్‌కు పంపిన ప్రతిపాదనలు ఎన్నికల కోడ్‌కు విరుద్ధం
- అర్హత ఉన్న వారికి తెలియకుండా నిబంధనలకు విరుద్ధంగా నోటిఫికేషన్ జారీ
- అడ్డగోలు నిర్ణయాన్ని ఈసీ అడ్డుకుని ఎన్నికల ఫలితాల తర్వాత నియామకం చేపట్టాలి
- భోగాపురంలో ఫలితాలు రాక ముందే పేదల భూములు కొట్టేసేందుకు జవహర్‌రెడ్డి ప్లాన్
- జీవో 596 అడ్డుపెట్టుకుని 2000 వేల ఎకరాలు దోచుకునేందుకు ప్లాన్ చేయలేదా...
- అందుకే ఎయిర్‌పోర్ట్ పరిశీలన పేరుతో ఆ ప్రాంతంలో పర్యటించారు
- రాష్ట్రంలో రక్తపాతానికి సీఎస్ జవహర్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి డ్కెరెక్షన్‌లో నడిచిన అధికారులే కారణం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మంగళగిరి, మహానాడు: అర్హత ఉన్న అధికారులకు అన్యాయం చేసి అయిన వారికి ఐఏఎస్ పదవులను కట్టబెట్టేందుకు జగన్ రెడ్డి కనుసన్నల్లో సీఎస్ జవహర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జవహర్‌రెడ్డి సీఎస్‌గా ఉంటే రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్ సజా వుగా జరగదన్నారు. ఫలితాలు వచ్చే లోపు వేల కోట్ల విలువ చేసే పేదల భూ ములను బోగాపురంలో కొట్టేసేందుకు సీఎస్, వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నారన్నా రు. అందుకే భోగాపురం ఎయిర్‌పోర్టు పరిశీలన పేరుతో ఇటీవల జవహర్ రెడ్డి అక్కడికి వెళ్లారని ఆరోపించారు.

### ఎన్నికల కోడ్ ముందు నియామకాలు ఎందుకు?

ఐఏఎస్ నియామకాల నోటిఫికేషన్ వివరాలు ఎవరికీ తెలియకుండా జవహర్ రెడ్డి జాగ్రత్త పడ్డారు. నోటిఫికేషన్‌కు 45 రోజుల నుంచి 60 రోజుల వరకు సమయం ఇవ్వాలి. అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకునేలా చూడాలి. వారిపై ఏమి కేసులు ఉన్నాయో వారి గురించి తరువుగా విచారించాలి. ఇదంతా లేకుండా అడ్డగోలుగా నియామకాలు చేస్తున్నారంటూ మీడియా ఘోషిస్తుంటే ఎందుకు స్పందించడం లేదు. నోటిఫికేషన్‌పై గోప్యత ఎందుకు? గడువు ఎందు కు తక్కువ పెట్టారు? ఆగమేఘాల మీద జాబితా ఎందుకు తయారు చేశారు? పాత జాబితాలో ఉన్న పేర్లు మళ్లీ ఎందుకు పెట్టారు? ఎన్నికల కోడ్ ముందు




నియామకాలు ఎందుకో సీఎస్ రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. అస్మదీయుల కోసం ఇంత అడ్డగోలుగా ప్రతిపాదనలు పంపాలా?

### సీఈసీ చర్యలు తీసుకోవాలి

జగన్‌పై స్వామి భక్తితో సీఎస్ ఇది చేస్తున్నాడు. సీఈసీ దీనిపై చర్యలు తీసుకోవాలి. హడావిడి ఐఏఎస్ ఎంపికలపై టీడీపీ అధినేత చంద్రబాబు సీఈసీతో పాటు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్‌కు ఉత్తరం రాశారు. ఎలక్షన్ కమిషన్ విధులు చూస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. యూపీపీఎస్సీ కమిషన్ చ్కెర్మన్‌కు కూడా అన్ని వివరాలతో చంద్రబాబు ఉత్తరం రాశారు. ఐఏఎస్‌లను నియమించుకునేందుకు ఇంటర్వ్యూలకు జవహర్ రెడ్డి ప్రతిపాదనలు పంపడం ఎన్నికల కోడ్‌కు విరుద్ధం. జూన్ 4న ఎన్నికల కౌంటిం గ్ ఉన్నందున ఈ పదోన్నతుల ప్రక్రియ చేపట్టడం సరైనది కాదు.

### అస్మదీయులకు పదవులు కట్టబెట్టేందుకు ప్లాన్

అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకునేందుకు వీలు లేకుండా సచివాలయంలో హెచ్ఓడీలకు కూడా తెలియకుండా నోటీసులు ఇవ్వడం అంటే ఏ స్థాయిలో అధికార దుర్వినియోగం జరుగుతుందో అర్థం అవుతుంది. ఏ స్థాయిలో అస్మదీయులు, బంధువులకు పదవులను కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారో స్పష్టం అవుతుంది. వచ్చిన 49 మంది జాబితాలో మీకు కావాల్సిన వారు 10 మంది ఉన్నారు. వారిలో ఐదుగురు మీ సామాజికవర్గం వారు. మీ సొంత జిల్లా వారే ఉన్నారు. డీ కేడర్‌లో ఎనిమిది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేయాలని ఉన్నా కేవలం రెండేళ్ల అర్హత ఉన్నా రూల్స్‌కు విరుద్ధంగా గడికోట మాధురి పేరును మొదట పెట్టారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవడానికి వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదని భావించి అస్మదీయులకు పదవులను కట్టబెట్టేందుకు యత్నిస్తున్నారు.

### ఏకపక్షంగా యూపీఎస్సీకి ప్రతిపాదనలు

ముఖ్యమంత్రి కార్యాలయం, సీఎస్ కార్యాలయాలు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని యూపీఎస్సీకి ప్రతిపాదనలు పంపారు. రూపొందించిన జాబితా పారదర్శకంగా జరగలేదు కాబట్టి ఈ పదోన్నతుల అంశాన్ని జూన్ 7 తరువాత చేపట్టాలని చంద్రబాబు యూపీఎస్సీ చ్కెర్మన్‌కు ఉత్తరం రాశారు. ఎవరికైతే అర్హత ఉందో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అధికారులకు న్యాయం జరగాలని చంద్రబా బు రాసిన ఉత్తరం ప్రజలకు ముందుకు తెచ్చాం. దీనిపై వెంటనే ఎలక్షన్ కమిష న్ స్పందించాలి. యూపీఎస్సీ చ్కెర్మన్, సంబంధించిన అధికారులు స్పందించాలి.

### భోగాపురంలో భూదందాకు ప్లాన్ చేయలేదా?

కేసు నమోదు అయినా హైకోర్టు నుంచి రక్షణ తీసుకుని పిన్నెల్లి చట్టాన్ని అడ్డుపెట్టుకుని వ్యవస్థలను అడ్డుపెట్టు కుని తిరుగుతున్నాడు. ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసు కెళ్లాల్సిన బాధ్యత సీఎస్‌పై లేదా? భోగాపురం ఎయిర్ పోర్టు పరిశీలన పేరుతో అక్కడ ఏ దందా నడిపారు? జీవో 596 అడ్డుపెట్టుకుని 2000 వేల ఎకరాల అసైన్‌మెంట్ ల్యాండ్ కొట్టేయడానికి ప్లాన్ చేయలేదా? ముఖ్యమంత్రి కుటుంబసభ్యులు, విజయసాయిరెడ్డి బంధువులు, వైవీ బంధువులు అడ్డగోలుగా అసైన్‌మెంట్ భూములను కొట్టేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పనులు అని చెప్పి అక్కడికి ఎన్నికల ఫలితాలు వచ్చేలోపు ఆ భూములను కొట్టేసేందుకు కుట్ర చేసింది వాస్తవం కాదా? మీడియాలో వచ్చిన వార్తలపై ఎందుకు స్పందించడం లేదు. సెక్షన్ 35-22లను అడ్డు పెట్టుకుని పేదల భూములను దోచుకోవాలని చూస్తారా?

### అధికారుల అండతోనే పిన్నెల్లి రెచ్చిపోయాడు

పిన్నెల్లి సమక్షంలో టీడీపీ నేతల తలపగులగొట్టినా సెకార్ట్ అధికారి, మొబ్కెల్ స్క్వాడ్, రిటర్నింగ్ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? కలెక్టర్, వెబ్ కాస్టింగ్ పర్యవేక్షించిన అధికారులు ఎందుకు బయటపెట్టలేదు. కిందిస్థాయి ఉద్యోగులనే ఎందుకు బలిచేశారు? ఆ రోజు వీడియోలు బయటపెట్టి పిన్నెల్లిపై 307 కేసు పెట్టి జ్కెలుకు పంపి ఉంటే ఇంతమంది గ్రామాలను వదిలి వెళ్లేవారు కాదు. చీఫ్ సెక్రటరీ నియమించిన అధికారుల అండతోనే మాచర్లలో పిన్నెల్లి రెచ్చిపోయాడు. మేము రీపోలింగ్ అడిగాం. బుద్ధి లేకుండా సజ్జల రిపోలింగ్ అడగలేదని చెబుతున్నాడు. ఈ దారుణాలను మా నాయకుడు లోకేష్ ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకుంటే బుద్ధిలేని నాయకులు జోగి, అంబటి, కాసు మహేష్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, సజ్జల మాపై చర్యలు తీసుకోవాలని కోర్టులను కోరడం సిగ్గుచేటు. మాపై బురదచల్లే కార్యక్రమం చేయడం వైసీపీ నేతల దిగజారుడు తనానికి నిదర్శనం.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం



- గంజాయి,డ్రగ్స్ నిర్మూలనలో పురోగతిపై సమీక్షలో నార్కోటిక్స్ డ్రగ్స్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం
- సమీక్షలో డ్రగ్స్ నిర్మూలనపై సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మహానాడు: రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలి. ఈ విషయంలో మరింత యాక్టివ్ గా పనిచేయాలి.

అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించండి. సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టండి. గంజాయి, డ్రగ్స్ సరఫరా చైన్ ను బ్రేక్ చేయండి. వాటిని సరఫరా చేయాలంటేనే భయపడేలా చర్యలుండాలి.

డ్రగ్స్ కేసులో సెలబ్రిటీలు ఉన్నా... ఎంత పెద్దవారున్నా ఉపేక్షించొద్దు. అవసరమైతే యాంటీ డ్రగ్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయండి. డ్రగ్స్ నిర్మూలన కోసం ఎఫెక్టివ్‌గా పని చేసేవారిని ప్రోత్సహించండి. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు ఏం కావాలన్నా.. మీకు ప్రభుత్వం సమకూరు స్తుంది. డ్రగ్స్ పదం వింటేనే భయపడేలా చర్యలుండాలి. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 26, మే 2024





# తల్లిపట్టు, పిల్లపట్టు

## - మార్జాల కిశోర న్యాయం - మర్కట కిశోర న్యాయం

వీటినే తల్లిపట్టు, పిల్లపట్టు అంటారు. ముక్తిని కోరుకునే భక్తులు పాటించాల్సిన రెండు మార్గాలను ఈ రెండు న్యాయాలు వివరిస్తాయి. మార్జాల కిశోరం అంటే పిల్లి పిల్ల. మర్కట కిశోరం అంటే కోతిపిల్ల. ఇవి తెలుస్తూనే ఉన్నాయి.

పిల్లి పిల్లను కన్నప్పటి నుంచి ఆ పిల్ల భారం అంతా తానే వహిస్తుంది. పిల్ల కూడా తన అవసరాల కోసం పూర్తిగా తల్లి మీదే ఆధారపడుతుంది. పిల్లి తన పిల్లను మెడమీద నోటితో పట్టుకుని అన్ని చోట్లకు తీసుకువెళుతుంది.

అదే కోతి అయితే, తన పిల్ల మీద అంత శ్రద్ధ చూపించదు. కోతిపిల్లే పూర్తిగా తన తల్లి పొట్టకింద చేతులతో పట్టుకుని తల్లితో పాటే వెళ్తుంటుంది. అంటే తల్లి మీదే పూర్తిగా ఆధారపడకుండా, తన ప్రయత్నం తాను చేస్తూ ఉంటుంది.

అదే విధంగా భక్తుల్లో కొందరు పిల్లి పిల్లల్లాగే తమ ముక్తి కోసం పూర్తిగా భగవంతుడి మీదే భారం వేస్తారు. తనదంటూ ఏమీ లేదని, అంతా భగవంతుడిదేనని, ఆయనపై భారంవేసి నిశ్చింతగా ఉండిపోతారు.

అయితే కొందరు భక్తులు మాత్రం గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన కర్మ, జ్ఞాన, భక్తి యోగాలను అవలంబించి అవిద్యా తెరలను తొలగించుకుని ముక్తిని పొందాలనుకుంటారు. అంటే కోతి పిల్లల్లా తమ ప్రయత్నంతో గట్టెక్కాలనుకుంటారు.

ఈ రెండు మార్గాలు సరైనవేనని పెద్దలు చెప్తారు. ఏ కార్యం సఫలం కావాలన్నా దైవానుగ్రహం, పౌరుషం (మానవ ప్రయత్నం) రెండూ ఉండాలి. అందుకే భగవంతునిపై భారంవేసి, స్వప్రయత్నం విరమించిన వారు కూడా రుచి, త్వర, ఆర్తి కలిగి పరమాత్మను చేరుకోవాలనే తపనపడతారు

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు

- సువర్చల

# చిక్కుల్లో సీఎస్ జవహర్‌రెడ్డి!

- విశాఖలో వేలాది అసైన్డ్ ఎకరాలు కాజేశారని జనసేన ధ్వజం
- కొడుకు కోసమే ల్యాండ్ డీల్స్ చేశారన్న జనసేన నేత యాదవ్
- నిన్నటి వరకూ జగన్ సర్కారుకు కొమ్ముకాస్తున్నారన్న ఆరోపణలు
- ఏబీకి పోస్టింగ్ ఇవ్వకుండా అడ్డుపడ్డారన్న ఆరోపణలు
- ఆయన తొలగించాలని కూటమి ఫిర్యాదులు
- సొంత కులం వారికి ఐఏఎస్‌లు ఇప్పించాలన్న తపనపై విమర్శలు
- ఎన్నికల వరకూ ఆపాలని యుపీఎస్సీకి చంద్రబాబు లేఖ
- ఇప్పుడు ఏకంగా విశాఖ భూములపై జనసేన, టీడీపీ ఆరోపణలు
- సీబీఐతో విచారణకు కూటమి డిమాండ్
- జనసేన ఆరోపణలు ఖండించిన సీఎస్ జవహర్‌రెడ్డి
- ఆరోపణలతో సీఎస్ జవహర్‌రెడ్డి ఉక్కిరి బిక్కిరి



(మార్తి సుబ్రహ్మణ్యం)

సీఎం జగన్ సొంత కడప జిల్లాకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి.. తన పదవీ విరమణకు నెలరోజుల ముందు, శరపరంపర ఆరోపణలు-విమర్శలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఆయన, సీఎం జగన్ ఆదేశాల మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎన్డీయే కూటమి విరుచుకుపడుతోంది. డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు క్యాట్ అనుకూల తీర్పు ఇచ్చినప్పటికీ, ఆయనను విధుల్లోకి తీసుకోలేదు. సాధారణంగా అయితే కోడ్ అమలులో ఉన్నందున సీఎస్ సొంత నిర్ణయం తీసుకుని, క్యాట్ ఆదేశాల మేరకు ఏబీకి పోస్టింగ్ ఇవ్వాలి.

కానీ ఆయన.. సీఎం జగన్ సూచనల మేరకు హైకోర్టులో ఆ తీర్పును సవాల్ చేశారు. ఎన్నికల సమయంలో అసలు సీఎంకు ఎలాంటి ఫైళ్లు పంపించకూడదన్న నిబంధనలకు, ఇది విరుద్ధమన్నది కూటమి నేతల వాదన. తర్వాత మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లికి హైకోర్టుకు ఇచ్చిన బెయిల్‌ను, ప్రభుత్వం తరపున ఆయన సుప్రీంకోర్టులో ఎందుకు సవాల్ చేయలేదన్నది మరికొందరి ప్రశ్న.

అయితే ఆ పని ఈసీ చేయాలని కొందరు-సీఎస్ చేయాలని మరికొందరు వాదిస్తున్నారు. అది వేరే విషయం. టీటీడీ ఈవో ధర్మారెడ్డి డెప్యుటేషన్ పొడిగించాలని, కేంద్రానికి లేఖ రాయడంపైనా విమర్శలు వెల్లువెత్తాయి. ఆయనకు పొడిగింపు ఇవ్వవద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు లేఖ రాసినా ఆమె లేఖను పక్కకుబెట్టి, ధర్మారెడ్డికి పొడిగింపు ఇవ్వడం విమర్శలకు దారితీసింది. ఇక ఎన్నికల్లో మళ్లీ వైసీపీకి గెలిపించేందుకు సీఎం జగన్, ఆయన కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఐపిఎస్ అధికారి రఘురామిరెడ్డితో కలసి జవహర్‌రెడ్డి పనిచేస్తున్నందున, ఆయనను ఆ పదవి నుంచి తప్పించాలని ఎన్డీయే కూటమి శరపరంపరగా డిమాండ్ చేస్తోంది. తాజాగా తన కులానికి చెందిన అధికారులకు, ఐఏఎస్ సిఫార్సు చేస్తూ రాసిన వైనం కూడా దుమారం సృష్టించింది. ఎంతోమంది అర్హులున్నా, వారికి సమాచారం ఇవ్వకుండా అన్యాయం చేశారన్న విమర్శలు వెల్లువెత్తాయి.

ఐఏఎస్ ప్రమోషన్లకు సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలు, అటు వైసీపీని ఇరుకున పెట్టాయి. జగన్ సర్కారు కులతత్వంతో వ్యవహరిస్తోందని, ఇప్పటికే కన్ఫర్డ్ ఐఏఎస్ ఇచ్చిన వాళ్లంతా రెడ్డి కులానికి చెందిన వారేనని.. మళ్లీ ఇప్పుడు కూడా రెడ్లకే ఐఏఎస్‌లు ఇచ్చేందుకు కుట్ర చేస్తున్నారన్నది మీడియా కథనాల సారాంశం. దానిపై స్పందించిన టీడీపీ అధినేత-మాజీ సీఎం చంద్రబాబు , యుపీఎస్సీకి లేఖ రాశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ, ఐఏఎస్ ప్రమోటీలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని లేఖ రాశారు. ఏకకాలంలో ఇన్ని విమర్శలు-వివాదాలు ఎదుర్కొంటున్న జవహర్‌రెడ్డిపై ఇప్పుడు.. కొడుకు కోసం ఉత్తరాంధ్రలో భూములు కాజేస్తున్నారన్న ఆరోపణలు చుట్టుముట్టడం శిరోభారంగా మారింది. మరో నెలలో పదవీ విరమణ చేయనున్న జవహర్‌రెడ్డిని, తాజా ఆరోపణలు చిక్కుల్లో నెట్టాయి. విశాఖ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తాజాగా మీడియాను పిలిచి పెద్ద బాంబు పేల్చారు. ఉత్తరాంధ్రలో రెండువేల అసైన్డ్ భూములను, జవహర్‌రెడ్డి కొట్టేశారన్నది యాదవ్ ప్రధాన ఆరోపణ.

ఆయన ఒత్తిడితో వందలాది ఎకరాలు ఇప్పటికే చేతులు మారి రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని, ఆయన సీఎస్ అయిన తర్వాతనే జీఓ 596 ఇచ్చారన్నది మూర్తి యాదవ్ పేల్చిన మరో బాంబు. ఆ జీవో ఆధారంగా కుమారుడికి 800 ఎకరాలకు పైగా డీల్ చేయించారన్నది మూర్తి యాదవ్ తాజాగా పేల్చిన ల్యాండ్‌మైన్. దీనిలో పాత్ర ఉన్న ఐఏఎస్ అధికారులపై, సీబీఐతో విచారణ చేయించాలని ఆయన కేంద్ర హోంశాఖకు కూడా లేఖ రాయడం మరో సంచలనం.

వెంటనే మూర్తియాదవ్ ఆరోపణలను అందుకున్న, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య కూడా.. జవహర్‌రెడ్డి నీతిమాలిన చర్యకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఈ భూదోపిడీలో జవహర్‌రెడ్డి హస్తం ఉన్నందున, ఆయనపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసి చిక్కుల్లో పడేశారు. ఇక రేపో మాపో బీజేపీ కూడా రంగంలోకి దిగి, భూ కుంభకోణాలపై విచారణ జరపాలని.. నేరుగా కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా, డీఓపీటీకి లేఖ రాస్తే, జవహర్‌కు చిక్కులు తప్పవన్నది రాజకీయ పరిశీలకుల విశ్లేషణ. అయితే జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ చేసిన ఆరోపణలు సత్యదూరమని, సీఎస్ జవహర్‌రెడ్డి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తాను చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పకపోతే యాదవ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సీఎస్ హెచ్చరించారు. అంత వరకూ బాగానే ఉంది. మరి అవే ఆరోపణలు చేసిన టీడీపీపై మాత్రం, జవహర్‌రెడ్డి మౌనంగా ఉండటమే ఆశ్చర్యం.

# రేవంత్.. బస్తీమే సవాల్!

(మొదటిపేజీ తరువాయి..)

జరిగాయని ఒప్పుకున్నట్లేనని తెలిపారు. అందుకే వాస్తవాలు తేల్చాలని ముఖ్య మంత్రికి బహిరంగ లేఖ రాశానని తెలిపారు. శనివారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సీఎంకు రాసిన లేఖను మీడియా సమావేశంలో విడుదల చేశా రు. పౌరసరఫరా శాఖలో జరిగిన అవినీతి అక్రమాలకు సంబంధించి మరిన్ని ఆధారాలను బయటపెట్టారు.

### నిజనిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలు తేల్చాలి

తాను చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజనిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలను తేల్చాలని కోరారు. పేదలకు పిడిఎస్ ద్వారా ప్రతి నెలా పంపిణీ చేసే నాణ్యమైన రేషన్ బియ్యం, ధాన్యం కొనుగోలు, గన్నీ బ్యాగులు, ఇలా అనేక విషయాల్లో వేల కోట్ల నిధులు కేంద్రం సాయం అందిస్తోందని తెలిపారు. అలాంటి నిధులను దుర్వినియోగం చేసేలా పౌర సరఫరాల శాఖలో జరుగు తున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి కూడా ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

### 19 ప్రశ్నలకు సమాధానం చెప్పండి

తాను చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పకుండా సంబంధిత శాఖ మంత్రి ముఖం చాటేశారని, కార్యకర్తలతో కేసులు పెట్టిస్తూ బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. ప్రజాగొంతుకగా ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించడం తప్పా అని ప్రశ్నించారు. అందుకే తెలంగాణ ప్రజల తరపున ప్రభుత్వానికి 19 ప్రశ్నలను సంధిస్తున్నానని, ముందు వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

1. నిబంధనల ప్రకారం సరైన సమయానికి కస్టమ్ మిల్లింగ్ రైసును ఇవ్వక పోవడంతో డిఫాల్టర్ల జాబితాలో చేరిన మిల్లర్ల లిస్ట్ బయటపెట్టండి. కొందరు మిల్లర్లపైనే చర్యలు తీసుకుని, మిగిలిన వారికే ఈ సీజన్‌లో ధాన్యాన్ని లెవీ కోసం ఇవ్వడం వెనక మతలబేంటి?
2. అనేక జిల్లాల్లో రైసు మిల్లులు నడవకున్నా...ఉన్నట్లు చూపించడం వాస్తవం కాదా? మిల్లులు ఉంటే దానికి సంబంధించిన కరెంట్ బిల్లులు, అందులో పని చేస్తున్న సిబ్బంది వివరాలు ఉండాలి కదా? ఆ బోగస్ మిల్లులలో స్టాక్ లేకు న్నా...సీఎంఆర్ ఇవ్వకుండా...రీ సైక్లింగ్ రైస్ ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకో లేదు ఎందుకని? నాలుగైదేళ్లుగా సీఎంఆర్ నిల్వలపై ఆడిట్ జరగని విషయం వాస్తవం కాదా?
3. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఆదిలాబాద్, నల్గొండ, యాదాద్రి, జగిత్యాల జిల్లాల్లో ఎందరో మిల్లర్ల దగ్గర మీరిచ్చిన స్టాక్ లేకపోయినా వారిపై చర్యలు తీసుకోకుండా కాపాడటంలో ఉన్న ఆంతర్యం ఏమిటి? ఇందుకోసం వారి దగ్గర అనేక కోట్లు చేతులు మారుతున్న సమాచారం వాస్తవం కాదా?
4. సరైన టైముకు సీఎంఆర్ ఇవ్వకుండా మోసాలకు పాల్పడిన ఎంతమంది మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేశారు? అందరిపై ఎందుకు కేసులు పెట్టలేదు? రెవెన్యూ రికవరీ చట్టం నుంచి కూడా తప్పించుకునేలా మిల్లర్లు వేస్తున్న ఎత్తుగడలకు కౌంటర్‌గా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది?
5. మిల్లర్లు సకాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వకుండా తీరిగ్గా ఏడాది తర్వాత పీడీఎస్ బియ్యాన్ని కిలో పది రూపాయలకు కొనుగోలు చేసి వాటిని సీఎంఆర్ గా రీసైక్లింగ్ చేస్తున్నది వాస్తవం కాదా? ఇలా మిల్లర్లు ప్రభుత్వాన్ని మోసగిస్తూ చేస్తున్న కుంభకోణం ఎన్ని వేల కోట్లు ఉంటుందని అంచనా?
6. కొందరు మిల్లర్లు ఇలా అప్పగిస్తున్న సీఎంఆర్ బియ్యం, పీడీఎస్ రీసైక్లింగ్ బియ్యం కాదని చెప్పే నైపుణ్యం, టెక్నాలజీ సివిల్ సప్లయీస్ అధికారుల వద్ద ఉందా? రేషన్ షాపులలో ఇప్పుడు బియ్యం ఇవ్వకుండా దానికి బదులుగా వినియోగదారులకు కిలోకు రూ.10 చొప్పున ఇచ్చి డీలర్లు చేతులు దులు పుకుంటున్నది వాస్తవం కాదా? కొన్ని చోట్ల బియ్యం స్టాక్ లేకుంటే బియ్యానికి బదులు ఏదైనా బరువు పెట్టి థంబ్ యాక్సిస్ చేస్తున్నది వాస్తవం కాదా?
7. మిల్లర్లు చేస్తున్న ఈ మోసాల వల్ల సివిల్ సప్లయీస్ శాఖకు ఇప్పటివరకు ఎంత నష్టం వచ్చింది? సివిల్ సప్లయీస్ శాఖ ప్రస్తుతం ఎంత మేరకు అప్పుల్లో ఉంది? ఏటా ఎంత మేర వడ్డీలు చెల్లిస్తోంది?
8. రైసు మిల్లర్ల వద్ద పెండిరగులో ఉన్న ధాన్యాన్ని విక్రయించేందుకు జారీ చేయాల్సిన టెండర్ల కోసం గైడ్‌లైన్స్ రూపొందించేందుకు ఈ ఏడాది జనవరి 25న జీవోఎంఎస్ నెంబర్ 01 ప్రకారం ప్రిన్సిపల్ సెక్రటరీ ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఛైర్మన్‌గా ఐదుగురు సభ్యులతో కమిటీ వేశారు. మరి అదేరోజు గైడ్‌లైన్స్ డీటైల్డ్ నోటీస్ ఎలా ప్రిపేర్ చేశారు? అదే రోజున గ్లోబల్ టెండర్లు ఎలా జారీ చేశారు?
9. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కేంద్ర ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీకి గడువు కోరుతూ లేఖ రాసింది. దీనికి కేంద్రం స్పందించి మే 15 వరకు గడువు ఇస్తున్నట్లు మార్చి 1న లేఖ పంపంది. మే 15 వరకు కేంద్రం గడువు ఇచ్చినా...రాష్ట్ర ప్రభుత్వం ఇదే బియ్యానికి సంబం ధించిన వరి ధాన్యానికి జనవరి 25న టెండర్లు ఖరారు చేయడం వెనుక మతలబు ఏమిటి? హడావిడిగా ఒకేరోజులో కమిటీ ఏర్పాటు, గైడ్‌లైన్స్ రూప కల్పన, టెండర్లు ఇచ్చేసి ఫిబ్రవరిలో గడువు పెంచాలని కేంద్రానికి లేఖ రాయ డం ఎందుకు? ఇందులో ఏదో గోల్‌మాల్ ఉందనే విషయం అందరికీ అర్థమవుతోంది కదా?
10. ఏప్రిల్ 18న కొందరు రైస్ మిల్లర్లతో జలసౌధలో పౌర సరఫరాల శాఖ మంత్రి, కమిషనర్ మాట్లాడిన అంశాలేంటి? ఆ రోజు మీరు గ్లోబల్ టెండర్స్ అని చెప్పితే అందులో పాల్గొందామని పంజాబ్, హర్యానా నుంచి వచ్చిన కొంద రు ట్రేడర్లను, లోకల్ జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఆఫీస్ హైదరాబాద్‌లో ఉండాలని కండిషన్ పెట్టి తిరస్కరించ లేదా? జలసౌధలో జరిగిన మీటింగులో బగాడియా రైస్ ఎక్స్‌పోర్టర్స్, గురునానక్ రైస్ అండ్ జనరల్ మిల్స్ వంటి కంపెనీలు టెండరులో పాల్గొనే అవకాశం తమకు కూడా ఇవ్వాలని కోరిన మాట వాస్తవం కాదా? ఇలా మీరనుకున్న వారికే ఈ టెండర్లు ఇచ్చిన మాట వాస్తవం కాదా?
11. ఆ రోజున కమిషనరు ... తాను డైరెక్టర్ జనరల్ స్థాయి పోలీస్ ఆఫీసర్‌ను అని ట్రేడర్లను భయపెట్టలేదా? వేరే రాష్ట్ర ట్రేడర్లను తప్పించి మీరనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టారు. ఆ రోజు టెండర్ రేటు క్వింటాలు ధాన్యానికి రూ.2007గా ఖరారైంది కదా... ఈ రేటును రూ.2223కు పెంచి.. అంటే రూ. 216 అదనంగా ప్రతి క్వింటాకు ఇవ్వాలని మీరు డిమాండ్ చేసింది వాస్తవం కాదా? దాని కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసుకున్నది వాస్తవం కాదా? దాంతో రైసుమిల్లర్ల అసోసియేషన్ నేతలు భయపడి మీరు ఖరారు చేసిన మొత్తా నికి అంగీకరించింది వాస్తవం కాదా? ఇలా మిల్లర్లను భయపెట్టి కేసులు పెడతా మంటూ అరాచకం చేసింది వాస్తవం కాదా ..?
12. ధాన్యం టెండర్లు దక్కించుకున్న బిడ్డర్లను మధ్యలో పెట్టి మిల్లర్లతో వసూలు దందా చేస్తున్నది వాస్తవం కాదా? బిడ్డర్ల కలెక్షన్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కానీ, మిల్లర్ల దగ్గర వసూళ్ల కోసం టాస్క్‌ఫోర్స్‌ను అడ్డం పెట్టుకుని భయపెడుతున్నది వాస్తవం కాదా? కోట్లాది రూపాయాలు చేతులు మారిన సంగతి వాస్తవం కాదా?
13. ఏప్రిల్ 18న జలసౌధలో మీరు అపాయింట్ చేసిన కాంట్రాక్టర్లతో వంద రూపాయల స్టాంప్ పేపరుపై ఎంవోయూ చేయించి మిల్లర్లతో బలవంతగా అగ్రిమెంట్ క్వింటాకు రూ.2007గా ఉన్న బిడ్ ధరను రూ.2223కు పెంచి అదనంగా రూ.216కు అగ్రిమెంట్ చేయించిన మాట వాస్తవం కాదా? 35 లక్షల మెట్రిక్ టన్నులకు రూ.216 చొప్పున దాదాపు రూ.800 కోట్లు అదనంగా వసూళ్ల మాట వాస్తవం కాదా? ఇవి ఎవరి ఖాతాలోకి వెళ్లాయి?
14. టెండర్లు దక్కించుకున్న బిడ్డర్లు 68 రోజులైనా ధాన్యాన్ని లిఫ్ట్ చేయలేదని ఏప్రిల్ 30న వారికి నోటీసు ఇచ్చారు. టెండర్ల నిబంధనల ప్రకారం బిడ్డర్లు మే 23 లోపల మెటీరియల్‌ను లిఫ్ట్ చేయాలి. మరి గడువు ముగిసింది కదా... మెటీరియల్ లిఫ్ట్ చేయకుంటే టెండర్ నిబంధన ప్రకారం వారికిచ్చిన కాంట్రాక్ట్ ని రద్దు చేసి ఈఎండీని ఫోర్ ఫిట్ చేస్తామని ప్రభుత్వం చెప్పింది కదా..మరి చేసిందా?
15. సన్న బియ్యంలో కూడా స్కామ్ జరిగింది. సన్న రకం వరి ధాన్యం 2022 – 23 స్టాక్‌ను కాంగ్రెస్ సర్కారు క్వింటాకు రూ.2259 చొప్పున లక్షా 59 వేల టన్నుల ధాన్యాన్ని అమ్మేసింది. అంటే సీఎంఆర్ కింద బియ్యం తీసుకుంటే ప్రభుత్వానికి లక్షా 59 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే లక్షా ఆరు వేల 530 మెట్రిక్ టన్నుల బియ్యం వచ్చేవి కదా. అంటే సన్న బియ్యం క్విం టాకు రూ.3500 లోపే లభించేవి. ఈ బియ్యం కనీసం నాలుగైదు నెలలు మనకు సరిపోయేవి. ఈ సీజన్‌లో సేకరించిన సన్న వడ్ల ద్వారా కూడా రేపు అవసరమైన సన్న బియ్యాన్ని మిల్లింగ్ చేసుకునే వీలుండేది కదా?
16. ఇలా అందుబాటులో ఉన్న ఈ ధాన్యం వనరులను వాడుకోకుండా ఇపుడు విద్యార్థులకు సన్న బియ్యం భోజనం పేరుతో రెండు లక్షల 20 వేల టన్నుల సన్న బియ్యాన్ని పది శాతం నూకలు ఉన్నవి క్వింటాకు రూ.5700 చొప్పున కొనుగోలు ఎందుకు చేస్తున్నారు? అంత స్టాక్‌ను నిల్వ చేయడానికి మనకు సరిపోను గోడౌన్స్ ఉన్నాయా? ఎందుకు సన్న రకం ధాన్యాన్ని రూ.2259 చొప్పున అమ్మారు? ఎందుకని ఇప్పుడు సన్న బియ్యాన్ని క్వింటాలుకు రూ.5700 పెట్టి కొనుగోలు చేస్తున్నారు.
17. ప్రస్తుతం ఓపెన్ మార్కెటులో సన్న బియ్యం కిలో రూ.40 నుంచి రూ.42 కి మించి లేదు. మరి రూ.15 అదనంగా చెల్లించి కిలో రూ.57కు కొనుగోలు చేయడం వెనక మతలబు అవినీతి కాదా? గతంలో సన్న బియ్యం కోసం ఏ టెండర్ ఇంత ధర ఇవ్వలేదు. కిలో రూ.35 నుంచి రూ.37కే కొనుగోలు చేసేవారు కదా?
18. ఇప్పుడు ఏకంగా కిలో రూ.57కు కొనుగోలు చేశారు. అంటే ఒక క్వింటా కు రూ.1500 అదనంగా చెల్లిస్తూ 22 లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని కోనుగోలు చేయడం వల్ల మొత్తం రూ.350 కోట్ల పైమాటే ఈ ప్రభుత్వంపై అదనపు భారం పడలేదా...ఇది కుంభకోణం కాదా?
19. పేదలకు పీడీఎస్ ద్వారా ప్రతినెలా పంపిణీ చేసే నాణ్యమైన రేషన్ బియ్యం పథకానికి నిధులు సమకూరుస్తున్నది కేంద్ర ప్రభుత్వమన్న విషయం అందరికీ తెలిసిందే. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ బియ్యం రీసైక్లింగ్‌ను అరికట్టకుండా దుర్వి నియోగం చేస్తోందనే తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నది వాస్తవం కాదా? ఈ విషయాన్ని సంబంధిత కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తాను. వేల కోట్ల కేంద్ర నిధులను దుర్వినియోగం చేసేలా తెలంగాణ పౌర సరఫరాల శాఖలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి కూడా ఫిర్యాదు చేస్తాను.

### బహిరంగ చర్చకు సిద్ధం

ఇలా లెక్కకు మించి అక్రమాలు, అవినీతి పౌరసరఫరాల శాఖలో జరుగుతుంటే సమాధానం చెప్పాల్సిన మంత్రి ఎలా తప్పించుకుంటారు. ఈ అంశాలపై మంత్రి ఉత్తమ్‌తో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నా. నేను ఈ లేఖలో చేసినవి కొన్ని ఆరోపణలు మాత్రమే. పౌరసరఫరా శాఖలో మరిన్ని అక్రమాలు, అవినీతి అంశాలు బహిర్గతం కావాల్సి ఉంది. నిజనిర్ధారణ చేసి వాస్తవాలు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. లేకుంటే తాము కేంద్ర సంస్థల దర్యాప్తును కోరి వాస్తవాలను ప్రజల ముందు పెట్టే ప్రయత్నం చేస్తాం.

9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ఆదివారం 26, మే 2024

## దోషిగా రుజువయ్యే వరకు హేమ నిర్దోషి

**- 'మా' అధ్యక్షుడు విష్ణు మంచు**

ఇటీవల రేవ్ పార్టీలో జరిగిన డ్రగ్స్ కేసుకు సంబంధించి కొన్ని మీడియా సంస్థలు మరియు వ్యక్తులు నటి హేమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. నిర్ధారణలకు వెళ్లడం మరియు ధృవీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేయడం మానుకోవాలని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. హేమ దోషిగా రుజువయ్యే వరకు నిర్దోషిగా పరిగణించబడాలి. ఆమె కూడా ఒక తల్లి మరియు భార్య, మరియు పుకార్ల ఆధారంగా ఆమె ఇమేజ్‌ను దూషించడం అన్యాయం. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను ఖండిస్తుంది. హేమకు సంబంధించిన ఖచ్చితమైన సాక్ష్యాలను పోలీసులు అందజేస్తే, తగిన చర్యలు తీసుకుంటుంది. అప్పటి వరకు, దయచేసి నిరాధారమైన వార్తలను సంచలనం కలిగించకుండా ఉండండి.





## "సత్యభామ" ట్రైలర్ రిలీజ్



'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. జూన్ 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు నటసింహం బాలకృష్ణ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ - ఎలక్షన్ క్యాంపెయిన్ వల్ల 45 రోజులుగా కెమెరాను చూడలేదు.

ఇన్ని రోజులు మిస్ అయిన ఆ సందడి అంతా ఈరోజు సత్యభామ ఈవెంట్ లో చూస్తున్నాను. సత్యభామ ట్రైలర్ లాంఛ్ కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది. చిత్ర దర్శకుడు సుమన్ చిక్కాల, నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు, సమర్పకులు శశికిరణ్ తిక్క..అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. వీళ్లకు ప్రొడక్షన్ తో పాటు డిస్ట్రిబ్యూషన్ లోనూ అనుభవం ఉంది. వీళ్లంతా కలిసి అవురమ్ ఆర్ట్స్ అనే సంస్థను స్థాపించడం. సినిమాలు నిర్మించడం సంతోషంగా ఉంది. ఉగాది పచ్చడిలా సినిమా ఇండస్ట్రీలోని అన్ని అనుభవాలు వీరికి తెలుసు. ఆ అనుభవంతోనే సత్యభామ అనే సూపర్ హిట్ సినిమా చేశారని నమ్ముతున్నాను. సత్యభామ అనే పేరులోనే ఒక వైబ్రేషన్ ఉంది. పారిజాతపహరణం సమయంలో శ్రీకృష్ణుడి వెంట ఉన్నది సత్యభామ. ఆమె వెంట ఉంటే విజయం ఖాయం. సత్యభామ అనే పేరు వుమెన్ ఎంపవర్ మెంట్ కు ప్రతీకగా చెప్పుకోవాలి. శ్రీకృష్ణుడికి ఎందరు భార్యలు ఉన్నా సత్య తన చెప్పుచేతల్లో ఆయనను పెట్టుకుంది. మహిళలు. పురుషుల కంటే అన్ని రంగాల్లో ముందడటం సంతోషకరం. భగవంత్ కేసరిలో నేను బనో బేటీకో షేర్ అని అంటే కాజల్ సత్యభామ సినిమాతో బనో కాచీకో షేర్ అంటూ ఫైట్స్ చేసింది. ఆర్టిస్టులు వైవిధ్యమైన చిత్రాలు చేయాలి. కాజల్ సత్యభామతో ఆ ప్రయత్నం చేసింది. విష్ణు కెమెరా పనితనం బాగుంది. నేనూ మొదట్లో కెమెరామెన్ అవుదామని అనుకున్నా. శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ చాలా బాగుంది. తెలుగు చిత్ర పరిశ్రమ దేశంలోనే నెంబర్ వన్ ఇండస్ట్రీగా ఉందంటే అందుకు కారణం మనకున్న మంచి ప్రేక్షకులు. ఈ రోజు నారద జయంతి. నాన్నగారు అన్ని రకాల క్యారెక్టర్స్ చేశారు. ఒక్క నారదుడు తప్ప. నేను శ్రీనివాస కల్యాణం సినిమాలో నారదుడిగా నటించా. నాన్న గారు చేయని క్యారెక్టర్ ఒకటి నేను చేయడం సంతృప్తినిస్తుంటుంది. సత్యభామ ట్రైలర్ చాలా బాగుంది. కాజల్ ఒక ఫైర్ బ్రాండ్. భగవంత్ కేసరిలో మేము కలిసి పనిచేయడం ఒక మంచి ఎక్స్‌పిరియన్స్. భగవంత్ కేసరిలో కాజల్, ఈ సినిమాలో కాజల్ ఒక్కరేనా అనిపించేలా ఉంది. సత్యభామ సినిమాకు మంచి టీమ్ పనిచేశారు. ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుంది. జూన్ 7న థియేటర్స్ లో చూడండి. అన్నారు.



## వరుణ్ సందేశ్ 'నింద' 'సంకెళ్లు' పాట

టాలెంటెడ్ హీరో వరుణ్ సందేశ్ ప్రస్తుతం 'నింద' సినిమాతో ప్రేక్షకులను పలకరించబోతున్నారు. ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాధం దర్శకత్వంలో ఈ చిత్రం రాబోతోంది. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్, టీజర్ సినిమా మీద అంచనాలు పెంచేసాయి. ఇక ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. గానామాస్ స్పెషల్ స్కూల్‌కి చెందిన పిల్లలు ఈ పాటను విడుదల చేశారు. కిట్టు విస్సాప్రగడ రాసిన సాహిత్యం, సంతు ఓంకార్ ఇచ్చిన బాణీ.. శ్రీరామచంద్ర పాడిన తీరు అద్భుతంగా ఉంది. పాటను వింటే ఉత్తేజభరితంగా, ఆలోచనరేకెత్తించేలా ఉంది. శ్రేయారాణి, ఆనీ, క్యూ మధు కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, భద్రమ్, సూర్యకుమార్, చత్రపతి శేఖర్, మైమ్ మధు, సిద్ధార్థ్ గొల్లపూడి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో శ్రీరామసిద్ధార్థ కృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. రమీజ్ నవీత్ సినిమాటోగ్రాఫర్‌గా, అనిల్ కుమార్ ఎడిటర్‌గా పని చేశారు. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

### "భజే వాయు వేగం"తో నా కెరీర్‌లో

## బలమైన ముందడుగు పడుతుంది

**-హీరో కార్తికేయ**

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న "భజే వాయు వేగం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేస్తోంది. ఈ రోజు "భజే వాయు వేగం" ట్రైలర్ ను హైదరాబాద్ ఐమాక్స్ లో ఘనంగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో కార్తికేయ మాట్లాడుతూ - నేను ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో కథ విన్నప్పటి నుంచి ఎప్పుడు రిలీజ్ అవుతుందా మూవీ అని ఎక్కువగా ఎదురుచూసింది భజే వాయు వేగం సినిమాకే. నేను ఎలాంటి కథ చేద్దామని అనుకున్నానో, నా సినిమాలో ఎలాంటి ఎమోషన్, ఎలాంటి డ్రామా ఉండాలని అనుకున్నానో, ఎలాంటి క్యారెక్టర్ పోషించాలని అనుకున్నానో..అవన్నీ వందశాతం కుదిరిన సినిమా ఇది. నాకు పర్ఫెక్ట్ మూవీని డైరెక్టర్ ప్రశాంత్, మిగతా టీమ్ డిజైన్ చేశారు. నా కెరీర్ మొదలై ఆరేళ్లవుతోంది. ఎనిమిది తొమ్మిది సినిమాల్లో నటించాను. వాటిలో కొన్ని హిట్ అయ్యాయి, మరికొన్ని ఫ్లాప్ అయ్యాయి. లాస్ట్ మూవీ బెదురులంక బాగా పే చేసింది. ఒక పర్ఫెక్ట్ మూవీతో నా అడుగు ముందుకు పడలేదని అనిపిస్తుంటుంది. ఆ వెలితిని భజే వాయు వేగం తీరుస్తుంది.

కమర్షియల్ సినిమాలో ఇవి ఉండాలని కావాలని పెట్టిన సినిమా కాదిది. కథకు ఏం కావాలో అదే చేసుకుంటూ వెళ్లాం. కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ ఈ కథలో సహజంగా కుదిరాయి. సినిమా చూస్తున్న వాళ్లు కథలో లీనమవుతారు. ఆ ఎమోషనల్



డ్రైవ్ నుంచే ప్రతి ఒక్క అంశాన్ని అనుభూతి చెందుతారు. కథలోని లవ్, ఎమోషన్, యాక్షన్, డ్రామా వంటివన్నీ డైరెక్ట్ గా మీ మనసును తాకుతాయి. మా మూవీకి వచ్చే క్రెడిట్, మేమింత కాన్ఫిడెంట్‌గా మాట్లాడుతున్నా మంటే కారణం దర్శకుడు ప్రశాంత్ కే దక్కుతుంది. సినిమా ఇండస్ట్రీకి వచ్చేవారంతా ఒక ప్యాషన్ తో వస్తారు. చేసే పనిలో సంతృప్తి వెతుక్కుంటారు. మా టీమ్ అందరికీ అలాంటి వెలకట్టలేని సంతృప్తినిచ్చిన సినిమా భజే వాయు వేగం. మా టీమ్ లోని ప్రతి ఒక్కరూ ఈ సినిమా బెటర్ గా వచ్చేలా తమ ఎఫర్ట్స్ పెట్టారు. హీరోయిన్ ఐశ్వర్య పర్ ఫార్మెన్స్ కు మంచి పేరొస్తుంది. రాహుల్ టైసన్ కీ రోల్ చేశాడు. తనికెళ్ల భరణి గారి పాత్రకు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతారు. ఆర్‌ఎక్స్ 100 తర్వాత నాకు భజే వాయు వేగం మరో బెంచ్ మార్క్ మూవీ అవుతుంది. మా మూవీ టీజర్ రిలీజ్ చేసిన మెగాస్టార్ చిరంజీవి గారికి చాలా థ్యాంక్స్ అన్నారు.

### నా ఐడియాను కాపీ కొట్టి సాయి రాజేష్

## 'బేబి' సినిమా తీశాడు

**-దర్శకుడు శిరిన్ శ్రీరామ్**

శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్‌పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ప్రేమించొద్దు'. శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాణంలో సినిమా రూపొందింది. పాన్ ఇండియా చిత్రంగా 5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్‌ని జూన్ 7న విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో శిరీన్ శ్రీరామ్ తనకు సాయి రాజేష్ చేసిన అన్యాయం, తన కథను కాపీ కొట్టి బేబీగా తీయడం మీద మరోసారి స్పందించాడు. సాయి రాజేష్ చేసిన మోసం, దానికి సంబంధించిన సాక్ష్యాలను బేబీ లీక్స్ అంటూ పుస్తకరూపంలో తీసుకొచ్చారు. ఈ బేబీ లీక్స్ బుక్‌ను మీడియా ముందుంచారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో..శిరిన్ శ్రీరామ్ మాట్లాడుతూ.. 'రవి కిరణ్ అనే వ్యక్తిని 2015లో కలిశాను. తరువాత రవి కిరణ్ ఫేస్ బుక్‌లో పెట్టిన పోస్ట్ చూసి ఓ పాయింట్ అనుకున్నాను. ఓ అమ్మాయిని ఇద్దరబ్బాయిలు కలిసి చంపారనే పోస్ట్ చూసి కథ అనుకున్నాం. దాన్ని ఓ బస్తీ అమ్మాయి పాత్రతో లింక్ చేసి కథ రాసుకున్నా. ఆ టైంలో నిర్మాత సాయి రాజేష్ గారితో ఏడాది ప్రయాణం చేశాను. నాకు దర్శకుడిగా అవకాశం ఇస్తూ ఆయనే సినిమాను నిర్మిస్తానని అన్నారు. అయితే ఆలస్యం అవుతూ వచ్చింది. కారణాలేమైనా ఉండొచ్చేమో అనిపించి, ఆయన సినిమా నిర్మించడం లేదని నేను బయటకు వచ్చేశాను. అప్పుడు మాకేం గొడవ జరగలేదు. తర్వాత నాకు దర్శకత్వం అవకాశం



ఇస్తానన్నవాడు.. నా కథను కాపీ కొట్టి అదే బస్తీ అమ్మాయి.. ఇద్దరబ్బాయిల్ని ప్రేమించే కథతో బేబీ అనే ఓ బూతు సినిమా తీశాడు. 2023 జూలైలో సినిమా రిలీజ్ అయినప్పుడు రచ్చ చేయలేదు. నాకు రియలైజ్ అవ్వడానికి చాలా టైం పట్టింది. సాక్ష్యాలు అన్నీ సంపాదించి లాయర్ నిఖిలేష్‌ని కలిశాను. కాపీరైట్ లీగల్ నోటీస్ పంపాం. కానీ నాకే ఆయన ఆ కథను చెప్పాడని ఆ నోటీసులో రిప్లై ఇచ్చాడు. హృదయ కాలేయం సినిమాకు ఫ్రీగా టీజర్ డైరెక్ట్ చేసి, ఎడిట్ చేసి ఇచ్చాను. సాయం చేసిన వాళ్లకే వెన్నుపోటు పొడిచే రకం. ఫిబ్రవరిలో రాయదుర్గంలో కేస్ ఫైల్ చేశాను. నన్ను బద్నాం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్‌లో ఫిర్యాదులు చేశాడు. ఆయన మీద బేబీ లీక్స్ అనే పుస్తకాన్ని కూడా రాశాను. దాన్ని మీడియా ముందుకు తీసుకొస్తున్నాను. వెబ్ సైట్ కూడా ఉంది. గోటితో పోయే దాన్ని గొడ్డలి దాకా తెచ్చుకున్నాడు.

## 'రాయన్' మెలోడీ పీచు మిఠాయ్

నేషనల్ అవార్డ్ విన్నర్ సూపర్ స్టార్ ధనుష్ ల్యాండ్‌మార్క్ 50వ చిత్రం' రాయన్' లో సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ మెయిన్ లీడ్ లో ఒకరుగా కనిపించనున్నారు. ఫస్ట్ సింగిల్‌తో మాస్ ట్రీట్ అందించిన తర్వాత ఈ యాక్షన్ థ్రిల్లర్ మేకర్స్ సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ నటించిన ఫుట్-ట్యాపింగ్ మెలోడీని విడుదల చేశారు.

ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ AR రెహమాన్ కాంట్రాస్ట్ ట్యూన్ చేశారు. ఇది గ్రూవీ బీట్‌లతో కూడిన రొమాంటిక్ మెలోడీ. ఇది స్లో పాయిజన్ లాగా ఇంజెక్ట్ అవుతుంది. సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ స్టీమీ రొమాన్స్ తో కూడిన ఈ పాటని విజయ్ ప్రకాష్ హరిప్రియ పాడిన తీరు మరింత స్పైసీ ని జోడించింది. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం ఒకరికొకరు ప్రధాన జంట యొక్క రొమాన్స్ ని ఆకర్షణీయంగా వర్ణించింది. సందీప్ కిషన్ కి ఇది మరో చార్ట్ బస్టర్ సాంగ్. రాయన్ కోసం ధనుష్ రెండోసారి మెగాఫోన్ పట్టారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాళిదాస్ జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. SJ సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర ముఖ్య తారాగణం.



## గ్లామర్ క్వీన్ శ్రద్ధ

శ్రద్ధదాస్ తెలుగులో చాల బిజీ నటి అయిపొయింది. ఇటు బుల్లితెర మీద కనిపిస్తూ, అటు వెండితెర మీద కూడా బిజీ గా వుంది. అందుకే హైదరాబాద్, ముంబై వారానికొకసారి తిరుగుతూ కనిపిస్తూ వుంది. అదీ కాకుండా మధ్య మధ్యలో టైమ్ దొరికినప్పుడు ప్రోగ్రామ్స్ కూడా ఇవ్వడానికి శ్రీలంక కూడా వెళ్ళింది. ఇలా శ్రద్ధ బిజీ అయిపొయింది. 'పారిజాత పర్వం' లో శ్రద్ధదాస్ ముఖ్య పాత్ర అంటే టైటిల్ రోల్ పోషిస్తోంది. పారిజాతంగా కనపడుతున్న శ్రద్ధ కాకుండా ఇందులో సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇంకా మరికొందరు నటులు వున్నారని అర్థం అవుతోంది. సంతోష్ కంభంపాటి దీనికి దర్శకుడు. ఇదే కాకుండా 'లేచింది మహిళా లోకం' అనే సినిమా కూడా చేస్తోంది. ఇది కూడా కామెడీ సినిమానే. ఇందులో మంచు లక్ష్మి అనన్య నాగెళ్ల కూడా శ్రద్ధ తో పాటు నటిస్తున్నారు. ఈ రెండు కాకుండా 'అర్థం' అనే సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సినిమాలో శ్రద్ధ దాస్ లీడ్ యాక్ట్రెస్ గా చేస్తోంది. ఇది హారర్ మూవీ ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న అని చెప్తోంది. దీనికి మణికాంత్ దర్శకుడు కాగా, మాస్టర్ మహేంద్ర ఇందులో లీడ్ యాక్టర్. ఓపక్క సినిమాల్లో నటిస్తూనే మరో పక్క సోషల్ మీడియాలో హాట్ ఫొటోస్‌ని షేర్ చేస్తూ కుర్రాళ్లన్ని హీట్ ఎక్కిస్తుంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144